## క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాలకు స్థలాలను గుర్తించాలి : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 24, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు





### వడ్డీ భారం... రైతులు ఆగం....!

# రుణ గోస

- రుణమాఫీపై ఆశతో అప్పు రెన్యువల్ చేసుకోని రైతులు
- వడ్డీతో కలిపి మోపెడైన రుణ బకాయిలు
- అగమ్యగోచరంగా రైతుల పరిస్థితి
- రుణమాఫీ కోసం లక్ష 30వేల మంది రైతుల ఎదురు చూపులు

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడంతో రుణం తీసుకున్న చాలా మంది రైతులు లోన్ రెన్యువల్ చేసుకోలేదు. కాగా కెసిఆర్ హామీ పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు ఐదేళ్లు పడుతుంది. ఇప్పటికే రైతులు తీసుకున్న అప్పునకు వడ్డీ కలిసి తడిసి మోపెడైంది. నల్లగొండ జిల్లాలో 5,54,721 మంది రైతులు రుణమాఫీకి అర్హులు. వీరిలో ఇప్పటి వరకు 4,28,491 మందికి రుణమాఫీ అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. లక్ష అప్పు ఉన్న రైతులకు మాఫీ డబ్బు జమ అయ్యేందుకు మరింత సమయం పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. వివరాలు 2 పేజీలో...

# అక్రమంగా బొగ్గు వ్యాపారం

- కరిగిపోతున్న అటవీ సంపద
- అనుమతులు ఉన్నాయంటూ నిర్వాహకుల వాదన
- కన్నెత్తి కూడా చూడని అధికారులు



సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త : చెట్లు మనకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తాయి భూమిపై ఏర్పడిన కాలుష్యాన్ని నివారించడమే కాకుండా కార్బన్డయాక్సైడ్‌ను పీల్చుకొని స్వచ్ఛమైన ప్రాణవాయువును మానవాళికి అందిస్తాయి. అలాంటి చెట్లను నరకడం వల్ల భూమిపై కాలుష్యం పెరిగి అనర్థాలు సంభవిస్తున్నాయి. మానవజాతి మనుగడకు ఎంతగానో దోహదపడుతున్న చెట్లను పెంచి, వాయు కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా వృక్ష సంపదను కాపాడుతూ ఆకుపచ్చ తెలంగాణాల మర్చాలంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం, కోటి వృక్షార్జన వంటి చెట్లనునాటే కార్యక్రమాలు ఎన్నో చేస్తుంది. 2లో

# నింగినంటిన కందిపప్పు ధర

- ధరల నియంత్రణలో పాలకులు విఫలం
- తక్కువ విస్తీర్ణంలో కంది సాగు



**పెరిగిన డిమాండ్**

ప్రభాతవార్త, సూర్యాపేట

ఒకవైపు కూరగాయల ధరలు, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుంది. రెండుమూడు నెలలకోసారి ధరలు పెరగడంతో ప్రజలకు పాలుపోని పరిస్థితి నెలకొంది. పప్పుదినుసుల ధరలు ఆకస్మాత్తుగా కొండెక్కడంతో జనం పప్పు ధాన్యాలకు దూరమవుతున్నారు. పప్పుధరలు గత కొంత కాలంగా పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. నేటి సమాజంలో సామాన్యుల జీవనం ఇబ్బందిగా మారిన తరుణంలో ధరల పెరుగుదలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెరుగుతున్న ధరలను నియంత్రించాలని ఒకవైపు వామపక్ష నాయకులు మరోవైపు ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నామమాత్రంగా తగ్గించి చేతులు దులుపుకున్నారు.

2లో..

## జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదిక కావాలి

కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



# నింగినంటిన కందిపప్పు ధర

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం కందిపప్పుతో పాటు వేరుశనగ, శనగ పప్పు, ఎర్రపప్పు, మినపప్పు ధరలు పెరిగాయి. కందిపప్పు ఒక్కసారిగా పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. గత జూన్‌జులై మాసాల్లో రూ.150 నుంచి 160 వున్న కెజి కంది పప్పు ధర ప్రస్తుతం రూ.180 నుండి 200కు పెరిగింది. పలుచోట్ల కెజి కందిపప్పు రూ.180 ధర పలుకుతుండగా మరికొన్ని చోట్ల రూ.200 వరకు అమ్ముతున్నారు. దీంతో ప్రజలు పప్పు ధాన్యాలు కొనుగోలు చేసుకొని తినే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పటికే నిత్యావసర వస్తువులైన పంచదార, పామాయిల్, అల్లం, శనగపిండి, చింతపండు తదితర నిత్యావసర వస్తువుల ధరలు మండుతున్న నేపథ్యంలో పప్పుల ధరలు కూడా పెరగడంతో కొనుగోలు చేసేందుకు జనం ఆందోళన చెందుతున్నారు. పప్పు దినుసుల సాగు విస్తీర్ణం తగ్గడమే ఇందుకు కారణమంటున్నారు. సాగు విస్తీర్ణం తగ్గడంతో దిగుబడి తగ్గింది. డిమాండ్ పెరగడంతో ధరలు నింగినంటాయి. అంతేకాకుండా వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో తక్కువ ఎకరాల్లో పప్పు దినుసలను సాగు చేసినట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో దిగుబడి తగ్గి డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలోనే కందిపప్పు ధర కూడా పెరగడంతో జనానికి పాలుపోని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. నిత్యం ప్రజాసమస్యల పక్షాన నిలబడి పోరాడుతున్న వామపక్షాల నాయకులు సైతం పెంచిన పప్పుదినుసుల ధరలను తగ్గించాలంటున్నారు. రోజురోజుకు సామాన్య ప్రజలపై భారం పడితే జీవనం సాగేదేలా అని అంటున్నారు. రోజువారి కూలీకి వెళ్లి పదోపరకో సంపాదించుకునే పేదలకు పెంచిన ధరలు ఏ మాత్రం అందుబాటులో లేకపోవడంతో పస్తులు ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే రూ.30 కి పైగా కెజి కందిపప్పుధర పెరగడంతో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రిటైల్ మార్కెట్‌లో మరింత ధర తెచ్చి అమ్ముతున్నారు. దీంతో పాటు పెసరపప్పు కెజి 100 ఉండగా రూ.120 కి పెంచారు. అదే విధంగా మినపప్పు, శనగపప్పు, ఎర్రపప్పు ధరలను కూడా రూ.20 నుంచి 30 వరకు పెంచడంతో భారం పడుతుంది.

నీటి వనరులు లేకపోవడంతో ప్రతి ఏటా పప్పు దినుసుల పంటల సాగు తగ్గుతుంది. ప్రతికూల పరిస్థితులే ఇందుకు కారణమంటున్నారు. సమాజంలో రోజురోజుకు శాఖాహారుల సంఖ్య పెరుగుతుంది. ఈ క్రమంలో పప్పుధాన్యాల ధరలు పెరగడం వారిని తీవ్ర అసంతృప్తికి గురిచేస్తుంది. ఇదిలా ఉండగా సన్న బియ్యం ధరలు కూడా రెక్కలొచ్చాయి. గత సంవత్సరం క్వింటా రూ.5000 ధర పలుకగా ప్రస్తుతం 6000 కు చేరడంతో కొరత ఏర్పడుతంది.

సన్నబియ్యం సాగు విస్తీర్ణం తగ్గిన ఫలితంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. రిటైల్ మార్కెట్‌లో కెజి సన్నబియ్యం రూ.50 నుంచి 60 ధర పలుకుతుంది. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ప్రజలు కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో సన్నబియ్యం సైతం రిటైల్ మార్కెట్‌లో దొరకడం లేదు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు గత కొంతకాలంగా వసతి గృహాలకు రెసిడెన్షియల్ హాస్టళ్ళకు కస్తూరిబా గాందీ విద్యాలయాలకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగింది. సన్న బియ్యం సాగు విస్తీర్ణం తగ్గి డిమాండ్ పెరగడంతో కొరత ఏర్పడింది. భవిష్యత్‌లో పప్పు దినుసుల ధరలతో పాటు సన్నబియ్యం ధరలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. ఈ ఏడాది వాతవావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన వర్షాలు కురవక వరిపైర్లు దెబ్బతింటున్నాయి. ఈ క్రమంలో పంట దిగుబడి తగ్గనుంది. సన్నబియ్యం కొరత కూడా ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. పాలకులు స్పందించి పెరిగిన ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని పలువురు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పోరాటాలతోనే క్రమబద్ధీకరణ సాధ్యం



నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల బాధ్యతను బుజస్కందాలపై మోస్తూ ఉద్యోగ భద్రత లేక గోసరిల్లుతున్న విద్యాధికులైన కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడి ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు విశ్వవిద్యాలయాల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రతినిధి డా॥ధర్మ తేజ.శనివారం విశ్వవిద్యాలయం ఆవరణలో కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్ట్ డిఎల్.జెఎల్ అధ్యాపకులను నిబంధనలకు లోబడి చేసిన విధంగానే తమ అంశాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు.గత కొంత కాలంగా ప్రజాస్వామిక పద్ధతిలో నిరసన కార్యక్రమాలనున నిర్వహిస్తున్న తాము మున్ముందు మరింత తీవ్రతరం చేయనున్నట్లు తెలిపారు.నిరసన కార్యక్రమాలలో భాగంగా వంటావార్పు కార్యక్రమానికి రాష్ట్ర ప్రతినిధులు సంఘీభావం తెలిపారు.అత్యధికయ సంఖ్యలో మహిళలు పని చేస్తున్న దృష్ట్యా క్రమబద్ధీకరణను ఒక సాధికారత చర్యకు ముందడుగు అవుతుందని మహిళా ప్రతినిధులు అన్నారు.కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల రాష్ట్ర ప్రతినిధులు వేల్పుల కుమార్, వెంకటేశం, రామలింగం, సుజిత్, యాదయ్య, ఓ.కృష్ణయ్య, ఉపేందర్, అంజిరెడ్డి,ఎంజియు అధ్యాపకులు విజయ్ కుమార్, డి.రవీందర్ రెడ్డి, అమరేందర్, భిక్షమయ్య, సిహెచ్ రమేశ్, దుర్గాప్రసాద్, రామచంద్రుడు, మౌనిక, రాజేశ్వరి, స్వప్న, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ భారం... రైతులు ఆగం....!

మొదటి పేజీ తరువాయి

బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు వడ్డీ పెరిగి నడ్డి విరుగుతోంది. ఏళ్లుగా వారికి రుణమాఫీ మాత్రం కావడం లేదు. సిఎం కెసిఆర్ 2018 ఎని ్నకల సమయంలో ఇచ్చిన రుణమాఫీ హామీ అమలు చేసేందుకు ఐదేళ్లు అవుతోంది. అయినా... రుణమాఫీ కోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. జిల్లాలో 5,54,721 మంది రైతులకు లక్ష రుణమాఫీకి అర్హులు. ఇందుకుగాను రూ.6,7,308.28 కోట్లు అవసరం. ఇప్పటి వరకు రుణమాఫీ కింద 4లక్షల 28వేల 491 మంది రైతుల ఖాతాల్లో రూ.589.04 కోట్లు జమ చేశారు. ఇంకా 1లక్ష 30వేల మంది రైతులకు రూ.28కోట్ల 838 లక్షలు జమ కావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీని అమలు చేసో ్తంది. అయితే కొందరు రైతులు తమకు మాఫీ రావడం లేదని అధికారుల వద్ద తరుచు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక కారణాలతో రైతులకు మాఫీ కావడం లేదు. కొందరు రైతుల ఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడం, మరి కొందరికి మెసేజ్‌లు వచ్చినా డబ్బు ఖాతాల్లో జమ కాకపోవడం, కొందరి రైతులకు ఒకటి కంటే ఎక్కువ ఖాతాలుండటం, మరి కొందరి అకౌంట్లు ఫ్రీజ్ చే యడం తదితర కారణాలతో రైతులు రుణమాఫీకి దూరమవుతున్నారు. రుణమాఫీపై కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేస్తున్నారు. రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం తరుచు చెపుతుండటంతో చాలా మంది రైతులు నాలుగైదు ఏళ్లుగా లక్షలోపు ఉన్న తమ రుణాలను రెన్యూవల్ చేసుకోలేదు. దీంతో వారికి ఏటికేడు వడ్డీ భారం పెరిగి అప్పు తడిసి మోపెడైంది. ఇపుడు రుణమాఫీ వచి ్చనా వడ్డీ అసలుకు కలిసి సగమైనా సరిపోని పరిస్థితి నెలకొంది. సాధారణంగా రైతులు తీసుకునే పంట రుణాలను పంట కాలంలో రెన్యువల్ చేసుకుంటే 4 శాతం వడ్డీ పడుతుంది. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఆశతో రైతులు రెన్యూవల్ చేసుకోకపోవడంతో వడ్డీ భారం రెండు మూడింతలై అపు కుప్పగా పెరిగిపోయింది. బ్యాంకులో తీసుకున్న అప్పుతో సమానంగా వడ్డీ సైతం పెరిగింది. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

### మెసెజ్‌లు వస్తున్నా.. బ్యాంక్ బ్యాలెన్స్ సున్నా ..!

2018 డిసెంబర్ 11కు ముందు పంట రుణాలు తీసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ వర్తింపజేస్తుంది. అయితే ఈలోపే కొందరు పంట రు ణాలు చెల్లించి బా ్యంకు ఖాతాలు రద్దు చేసుకున్నారు. ఇతర కారణాలతో కొంతమంది ఖాతాలు క్లోజ్ చేసుకున్నారు. ఇలాంటి రైతుల ఖాతాలలో రుణమాఫీ డబ్బు జమ కావడం లేదు. ప్రభుత్వం డబ్బులు ట్రాన్స్ ఫర్ చేసినప్పటికీ అవి రైతుల అకౌంట్లలో పడటంలేదంటున్నారు. రుణమాఫీ అయినట్లు రైతులు ఖాతా సమయాల్లో బ్యాంకుల్లో ఇచ్చిన ఫోన్లకు మెసేజ్‌లు వస్తుండటంతో వారు బ్యాంకులకు వెళ్లి చెక్ చేస్తే అకౌంట్లలో డబ్బులు పడలేదంటున్నారు.అలాగే వ్యవసాయ పెట్టు ్టబడుల కోసం చాలా మంది రైతులు బ్యాంకుల్లో అగ్రికల్చరల్ గోల్డ్ లోన్ (బంగారం తాకట్టు రుణాలు) తీసుకుంటారు. ఇలా గ్రామీణ ప్రాంతాల్లో తీసుకునే రుణాలకు కూడా మాఫీ వర్తిస్తుంది. అర్బన్, మెట్రో ప్రాంతాల్లో తీసుకు వారికి వర్తించదు. కానీ ఈసారి ఇప ్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో రుణాలు తీసుకున్న వారికి మాఫీ గురించి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. అలాగే ఒకే రైతుకు రెండు, మూడు బ్యాంక్ అకౌంట్లుఉండి వాటికి ఆధార్‌కార్డు అనుసంధానం కావడంతో అలాంటి వారికి సైతం మాఫీ డబ్బు జమ కావడం లేదు. నిజానికి రైతులకు వేర్వేరు బ్యాంకుల్లో ఎన్ని అకౌంట్లు ఉన్నా వారు పంట రుణం తీసుకున్న బ్యాంకు అకౌంట్లో రుణమాఫీ డబ్బు జమ కావాల్సి ఉంది.

# ఘనంగా లక్ష్మి గణపతి హోమం



నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలోని సుదరయ్య నగర్ కాలనీలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.స్వామి వారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం లక్ష్మి గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి రోజు ఉదయం సాయంత్రం స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించి తర్థ ప్రాదాలను , అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నారు నిర్వహణ కమిటి సభ్యులు.స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్, స్థానిక నాయకులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు అర్థం శ్రీనివాస్, పసునూరి దయాకర్,పసునూరి యాదగిరి రెడ్డి, పాల్వాయి ప్రసాద్, బండారు శ్రీనివాస్,బిల్లకంటి శ్రీకాంత్ ,అర్ధం శ్రీనివాస్,శేఖర్ ,బండారు సందీప్,శ్రీనివాస్ ,నడింపల్లి శ్రీహరి,చలమల దశరథ,బెల్లి శ్రీను, పాల్వాయి భాస్కర్ రావు,రంగా నర్సయ్య,దేవరశెట్టి నారాయణ,కందగట్ల రాము, కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# అక్రమంగా బొగ్గు వ్యాపారం

మొదటి పేజీ తరువాయి

మానవాళికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలను లెక్క చేయకుండా ప్రభుత్వ విధానాలను తుంగలో తోక్కుతూ కొంతమంది అక్రమార్కులు పచ్చని చెట్లతో వ్యాపారం మొదలుపెట్టారు. సూర్యాపేట మండలం పరిధిలోని ఎండ్లపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా పచ్చని చెట్లను నరికి స్థానికంగా ఉన్న వ్యవసాయ భూమిలో బట్టీలుగా మార్చి బొగ్గును తయారు చేస్తూ అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా మాకు అనుమతులు ఉన్నాయంటూ నిర్వాహకుల నుండి వాదనలు వినిపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి అనుమతులు లేకుండా పచ్చని చెట్లతో వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపిటిసి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



శ్రీ ణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని పలు గణేశ్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహి స్తున్న మండపాలలో ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలని, నకిరేకల్ శాసన సభ్యులుగా చిరుమర్తి గెలుపుకు అడ్డంకులను తొలగించి గన విజయం సాధించేలా దీవించాలని కోరుకున్నారు.భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని నిర్వాహకులను కోరారు.ఈ సందర్భంగా పలు మండపాలలో విరాళాలు అందజేశారు.కార్యక్రమంలో దుబ్బాక రాంమల్లేష్, బొబ్బలి దేవేందర్, నడింపల్లి నరేష్, మహేశ్, చుక్కయ్య, చిట్యాల రవిచంద్ర, జాల రమేశ్, మంద రవి, వడ్డేపల్లి నాగరాజు, ఎండి జానీ, శ్రీకృష్ణ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు రద్దు చేయడం విచారకరం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఎన్నో వ్యప్రయాపలకోర్చి తమ జవితాలను సైతం ఫనంగా పెట్టి బాగా చదువుకుని జీవితకాలానికి ఉన్న ఒకే ఒకే లక్ష్యంగా ఏర్పరుచుకుని ఎదురుచూసిన గ్రూప్ -1 పరక్షలు మరోమారు రద్దు కావడం ఎంతో విచారకరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మయాదయ్య తమ విచారాన్ని వ్యక్తం చేశారు.ఎంతో మంది తాము చేస్తున్న చిన్న చిన్న ఉద్యోగాలను వదులుకుని ఈ పరీక్షల కోసం సిద్ధమవగా, మరెంతో మంది నిరుద్యోగులు ఎన్నో ఆశలతో పరీక్షల ఫలితాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ప్రభుత్వం తసుకున్న ఈ చర్యలు వారి భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యువత భవిష్యత్‌కు భద్రత, భరోసా ఇవ్వలేని పిరిస్థితుల్లో ప్రభుత్వం ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అవార్డులతో పెరిగిన బాధ్యత

*గరిడేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*

ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయులకు బాధ్యత పెరిగిందని మండల రైతు సమితి అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి అన్నారు. మండలంలోని గడ్డిపల్లిలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికోసం, పాఠశాల అభివృద్ధికోసం చేస్తున్న కృషిని ఆయన కొని యాడారు. ఇప్పుడు ఇంకా బాధ్యత పెరిగిందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యలో మెలకువలతో పాటు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించాలని, సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఆధునిక సమాజంలో ప్రస్తుతం పెరుగుతున్న విజ్ఞానం అభివృద్ధివైపుకు పయని స్తున్నప్పటికి మానవ సంబంధాలను దూరం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంతా ఈవిషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతతో విద్యార్థులకు చదువుతో పాటు తల్లిదండ్రులు, కుటుంబ వ్యవస్థపై నమ్మకం పెంపొందించేవిధంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులకు ఆయన పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కొలిపాక జగదీష్, మేడిపల్లి పు రుషోత్తం, మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**-బీసీల జనాభా గణన చేపట్టాలి**

**-సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ**

*కోదాడ టౌన్,(ప్రభాతవార్త):*

జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు నివాసంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్ని ఏండ్లు గడుస్తున్న దేశవ్యాప్తంగా 60 శాతం పైగా ఉన్న జనాభాలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతం కూడా దక్కడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి జనాభా గణన చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బీసీ కులాల జనాభా లెక్కించేందుకు అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీసీల జనాభా లెక్క ఎంతో తేల్చి ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్న మాదిరిగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేసి రాజ్యాధికారంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ, పార్లమెంట్ అన్ని రకాల చట్టసభల్లో కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హైదరా బాద్ పెరిక హాస్టల్ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, రామినేని శ్రీనివాస రావు, సుంకరి అజయ్‌కుమార్, గుండా గోపి, సముద్రాల రాంబాబు, పత్తిపాక వేణుధర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడాకారుడికి పలువురి నివాళి

**-క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన అభినవ్**

*కోదాడ టౌన్,(ప్రభాతవార్త):*

అభినవ్ మృతితో దేశం మంచి క్రీడా కారుడుని కోల్పోయిందని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. శనివారం అభినవ్ 22వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వదదన ఉన్న అభినవ్ విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెస్ చిచ్చర పిడుగు, ఆసియన్ ఛాంపియన్ మేకల అభినవ్ 20 ఏళ్ల క్రితం క్రీడా జగత్తులో ధ్రువ తారాగా మెరిసిన అభినవ్ ఒడ్డు ప్రమాదంలో మృతి చెందడం క్రీడా జగత్తుకు తీరని లోటు అన్నారు. అభినవ్ స్ఫూర్తితో కోదాడ నుండి భావి క్రీడాకారులు చెస్‌లో రాణించాలన్నారు. కోదాడ ఖ్యాతిని ఖండాంత రాలకు వ్యాపింప జేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. అనంతరం నయా నగర్‌లో మేకల అభినవ్ పేరిట ఉన్న వీధి ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎంఈఓ. సలీమ్ షరీఫ్, కరుణాకర్, దొంగరి వెంకటేశ్వర్లు, పయిడిమర్రి సత్తిబాబు, చందు నాగేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, సుంకరి అజయ్‌కుమార్, రామి నేని శ్రీనివాసరావు, దొంగరి శ్రీనివాస్, అంగిరేకుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## బధిరులకు ఆహార ఏర్పాట్లకు చేయూత నిచ్చిన బ్యాంకు ఉద్యోగి సన్నీ

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :*

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను ఆశయ్ ఆకృతి స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన భదిర విద్యార్థులకు శనివారం సాగర్‌ను సంద ర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు నాగార్జునసాగర్‌లోని బుద్ధ వనము, ప్రధాన డ్యాం తదితర ప్రాంతాలను సందర్శించి ఆనందరం వ్యక్తం చేశారు. అనంతరం బధిర విద్యార్థులకు స్థానిక ఎస్‌బిఐ ఉద్యోగి సన్నీ ఆహార ఏర్పాట్లను చేసి తన ఉదార స్వభావంతో చేయూతనందించారు. అతను మంచి తనానికి స్వచ్ఛంద సంస్థ వారు స్థానికులు అభినందించారు. వీరితో పాటు అబ్రహం ఉన్నారు.



## దొంతగాని నర్సమ్మ మృతి బాధాకరం

*అనంతగిరి ప్రభాతవార్త:*



దొంతగాని నరసమ్మ మృతి బాధా కరమని నడిగూడెం ప్రాద మిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ పుట్టా రమేష్ అన్నారు. మండల పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన దొంతగాని సర్సమ్మ బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేసేవారని ఆమె మృతి తీరని లోటని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని అన్నారు. ఈయన వెంట సొసైటీ డైరెక్టర్ మండది వెంకటరెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టేముక్కల వీరారెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో 52 గణేష్ విగ్రహాల నిమజ్జనం

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :*

గణేష్ ఉత్సవాల్లో భాగంగా నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వద్ద ఇప్పటి వరకు భక్తులు 52 గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగిందని స్థానిక విజయపురి ఎస్‌ఐ సంపత్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ రెవిన్యూ సంబంధిత అధికారుల సమన్వయంతో పోలీస్ శాఖ వారు నిమజ్జన ఏర్పాట్లు సజావుగా సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## గణపతి దేవాలయంలో విజయ గణపతికి పూలాభిషేకం

*కోదాడ టౌన్ ప్రభాతవార్త:*

స్థానిక గణపతి దేవాలయంలో గల ఉత్సవ విగ్రహాలను శనివారం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి దేవాయలంలో పది క్వింటాల పూలతో విజయ గణపతి స్వామికి మహిళలచే పూలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, చలపాటి శివకృష్ణ, అంబడి కర్ర, వెంకట్ జనార్ధన్, వంగవీటి రామారావు, గోపారపు ఉపేందర్, సుందరి వెంకటేశ్వర్లు, అరే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం: కెఎల్ఎన్ ప్రసాద్

*కోదాడ టౌన్,(ప్రభాతవార్త):*

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నదానం నిర్వహిస్తే మహా పుణ్యం లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని 30వ వార్డు శ్రీనివాసనగర్‌లోని శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదానం ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ.. గణేష్ మహారాజ్ కృపా కటాక్షాలు కోదాడ పట్టణ ప్రజలందరిపై ఉండాలని, ఆ చల్లని చూపు అందరి మీద ఉండాలని, చల్లని దీవెనలు అందరికీ కలగాలని, కేఎల్ఎన్ ప్రసాద్ కోరారు. చాలా మంచిగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీరామ యూత్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కేఎల్ఎన్ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. సుమారు 2000 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చలిగంటి రాజయ్య, భూమా శ్రీనివాస్, చట్టు ఎల్లయ్య, చలిగంటి గోపాలకృష్ణ, వాల్తేరు వీరయ్య, చలిగంటి రంగా చట్టా శ్రీనివాస్, చట్టు కిట్టయ్య, గణేష్, జంపా సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో గాంధీ బజారులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :*



నాగార్జునసాగర్ పైలాన్ గాంధీ బజార్‌లో భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొండ మున్సిపల్ ఏడో వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిరా కొండయ్యగౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హవీష్ విజ్ఞాన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

*మునగాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*



మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ పంచాయి తీలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నడిగూడెం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన గుజ్జర్ల పూడి విజయ్ కుమార్ సహకారంతో వికారాబాద్ డిస్ట్రిక్ తాండూరు వాస్తవ్యులు చెన్నూరి రాజేష్ జ్యోతిర్మయి రెండవ కుమారుడు హవీస్ విజ్ఞాన్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాదలకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేయడానికి ఆర్థిక సహకారం అందించారు. ఇట్టి కార్యక్రమం ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతిలు వారి చేతుల మీదుగా అన్నదాన కా ర్య క్ర మం నిర్వహించారు. వివిధ కార్య క్రమాలకు వారి వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి తోడ్పాటు అందించాలని కోరారు.


**పత్రిక ప్రకటన**

మిట్టపల్లి శ్రీనివాస్ తండ్రి కొండయ్య, నివాసం హుజూర్‌నగర్‌గారు హెచ్‌డియఫ్‌సి, ఇన్సూరెన్స్ పాలసి నెం.16251658 తీసుకొనబడినది. అట్టి పాలసీలో వారి ఇంటి పేరు మిట్టంపల్లి గాను వారి పేరు శ్రీనివాసులుగాను వ్రాయబడినది. కానీ తన పేరు మిట్టపల్లి శ్రీనివాస్‌గా పాలసీలో ఇంటి పేరు మరియు వారి పేరును సరి చేసుకొనుటకు కోరినందున పేపరు ప్రకటన కోరినారు. పై విషయములో వారి పేరు గురించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజుల్లో ఈ క్రిందివారికి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. అభ్యంతరములు రాని యెడల వారి పేరును పాలసీలో మిట్టపల్లి శ్రీనివాస్‌గా నమోదు చేయబడును.

మిట్టపల్లి శ్రీనివాస్, హుజూర్‌నగర్, సెల్.నెం.9010636831




# ఎన్నికల కోసమే ఉద్యోగాల నోటిఫికేషన్

**నడిగూడెం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని పరిస్థితికి ప్రభుత్వం దిగజారిందని మండలానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బెల్లంకొండ నవీన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జెఎన్‌టియు 22 సార్లు ఎంసెట్ నిర్వహిస్తే ఒక్కసారి కూడా రద్దు కాలేదన్నారు. టిఎస్ ఎంసెట్ పేపర్లు మూడుసార్లు లీకైనట్లు ఇంటర్మీడియెట్ వాల్యూయేషన్ సక్రమంగా లేని కారణంగా పలువురు విద్యార్థులు నష్టపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో పోటీ పరీక్షల నిర్వహణలో అన్ని బోర్డులు విఫలమయ్యాయన్నారు. టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1, ఎఈఇ, ఎఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్ మరికొన్ని పరీక్షలు రద్దు కావడం పలు రకాల పరీక్షల పేపర్లు లీకేజి కావడంతో రద్దు చేశారన్నారు. దీంతో నిరుద్యోగులు ఒత్తిడికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎలక్షన్ల కోసమే నోటిఫికేషన్లు జారీ చేస్తుందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ప్రభుత్వం పకడ్బందీగా పరీక్షలు నిర్వహించకపోతే నిరుద్యోగులు నష్టపోయే ప్రమాదముందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షలకు బయోమెట్రిక్ తీసుకోకపోవడం హాల్‌టికెట్ల నెంబర్లు లేకుండా ఓఎంఆర్ షీట్స్ ఇవ్వడంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారన్నారు. రెండవసారి గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయడం ఎంతోమంది అభ్యర్థులను నిరాశకు గురిచేసిందన్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

# డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించేదే లేదు: జయలక్ష్మి

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 23:**



అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసిన, నిర్బంధాలు ప్రయోగించి కేసులు పెట్టి జైల్లో పెట్టిన సమ్మె విరమించేదే లేదని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిజయలక్ష్మి, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం హాలియాలో అంగన్‌వాడీల 13వ రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్లిలలకు గర్భిణీ స్త్రీలకు, కిశోర బాలికలకు , బాలింతలకు పౌష్టికాహార్ని అందిస్తూ శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీల సేవలు మరువలేనివని వీరి సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందన్నారు. 28 రకాల చట్టబద్దమైన డిమాండ్స్‌తో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల, ఆయాల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా చర్చలు జరపాలని లేని పక్షంలో ఇతర ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మి నారాయణ, అంగన్‌వాడీ టీచర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, పార్వతి, సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, పార్విన్, శారద, యాదమ్మ, శాంతి, రజిత, ఎల్లమ్మ, నీల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 23:**



ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రం పోడు మండల కేంద్రానికి చెందిన 24 కుటుంబాలు, మాడుగులపల్లి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన సుమారు 6 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గుర్రంపోడు మండల ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, వెలుగు రవి, మోపూరి మురళిచారి, కుప్ప వృద్వీరాజు, మేకల అమరేందర్‌రెడ్డి, మోపూరి సైదిరెడ్డి, మేడి వెంకన్న, మహామూద్, కన్నెబోయిన నాగరాజు, వీరబోయిన నాగరాజు, ఖాసీం, సయ్యద్‌బాబా, ఇస్మాయిల్, రేపాక సైదులు తదితరులుపాల్గొన్నారు.

# 33 శాతం మహిళా రిజర్వేషన్‌లో 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వాటా కేటాయించాలి

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 23:** 33 శాతం మహిళా రిజర్వేషన్స్ బిల్లులో 93 శాతం బీసీ, ఎస్టీ, ఎస్టీలకు వాటా కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకురాలు మామిడి సత్యవతి డిమాండ్ చేశారు. శనివారం హాలియాలో ధర్నా నిర్వహించి మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌లో బిల్లులో 93 శాతం బీసీ, ఎస్టీ, ఎస్సీ మహిళలకు ఉపకోట కేటాయించాలన్నారు. ఒక వేళ అలా జరగకపోతే అగ్రవర్ణ దొరపోయి దొరసాని పార్లమెంట్ అసెంబ్లీలోకి ప్రవేశిస్తారన్నారు. 33 శాతం కల్పిస్తేనే ధర్మసమాజ్ పార్టీ మద్దతు తెలుపుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్‌ల కోసం నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి వారి సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమండలో మండల కోకన్వీనర్లు లింగాల గోవర్ధన్, పెరిక రాము, కమిటీ సభ్యులు రాజు, వంశీ, గణేష్, లింగయ్య, మహిళా నాయకులు సంధ్య, దివ్య, అఖల, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# కాల్వలోకి దిగి పెద్దఎత్తున నిరసన: మాజీ ఎమ్మెల్యే

**మునగాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



శనివారం సాగర్ నీటికి మొదటి జోన్‌కు విడుదల చేసి ఖరీఫ్ పంటలను కాపాడాలని కోరుతూ హెడ్ రెగ్యులేటర్ ముక్త్యాల బ్రాంచ్ కేనాల్ వద్ద కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆద్వర్యంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రైతు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వేసిన వరి పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని, సాగర్ నీటికి మొదటి జోన్‌కు విడుదల చేసి ఖరీఫ్ పంటలను కాపాడాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మునగాల హెచ్ రెగ్యులేటర్ వద్ద కాల్వలోకి దిగి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.

# మండలంలో శోభాయమానంగా గణేష్ నిమజ్జనం

**నడిగూడెం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జన వేడుకలు శోభాయమానంగా నిర్వహించారు. నడిగూడెం, తిమ్మాపురం, తెల్లబెల్లి, సిరిపురం, బృందావనపురం తదితర గ్రామాల్లో ఐదు రోజుల పాటు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అన్నదాన కార్య క్రమాలు చేపట్టారు. ప్రత్యేక పూజల అనంతరం వినాయక విగ్రహాలను సాగర్ ఎడమ కాల్వలో పాలేరు రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు.

# బదిలీలు,పదోన్నతులు పూర్తి గావించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



2023-24 సంవత్సరానికి గాను పిఆర్‌టియు సభ్యత్వ నమోదును స్థానికంగా శనివారం పూర్తి గావించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిఆర్ టియు మాజీ అసోసియేట్ అధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, మండల శాఖ అద్యక్షుడు కాంపల్లి గోపిరెడ్డి మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు పూర్తి గావించేందుకు కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. మోడల్ స్కూల్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి గావించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు చెల్లించాలని పిఆర్‌సి కమిటీ వేసి వెంటనే ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాణోతు నాగేశ్వర్‌రావు, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, పిఆర్‌టియు నాయకులు కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**




వరిపైర్లు ఎండిపోతున్నందున వారబంధీ పద్ధతిలో సాగర్ నీటిని విడుదల చేసి వరిపంటలను కాపాడాలని కోరుతూ సిపిఎం నాయకులు శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందచేయాలన్నారు. దళితబంధు, బిసి రుణాలు మైనార్టీల రుణాలు, గృహాలక్ష్మి పథకాలు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సాగర్‌నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీను, కిష్టయ్య, సంజీవరావు, వెంకన్న, వీరస్వామి, సాయి, ప్రసాద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**ఎన్నికల విధులు, విధానాలపై పూర్తి అవగాహన ఉండాలి.**

**సెక్టోరల్ అధికారులకు మొదటి దఫా శిక్షణ.**

**జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్.**

సూర్యాపేట,సెప్టెంబర్23(ప్రభాతవార్త): జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థ వంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులకు మొదటి దఫా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో యస్.పి రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు విధులు , బాధ్యతలు కీలక మని నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో మూడు వర్యా యాలు సందర్శించి మౌలిక వసతుల పరిశీలన చేసి సత్వర చర్యలకై నివేదికలు అందించాలని అన్నారు. వృద్ధులు,వికలాంగులకు ఎన్నికల సంఘం 12.డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు కల్పించిందని తెలిపారు. అలాగే కమిటీల నిర్వహణ , ఎన్నికల విధి విధానాలపై సమీ క్షించారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల లో వెబ్ క్యాస్టింగ్, నెట్ వర్క్ కనెక్షన్, వీడియో గ్రాఫీ ఉండాలని, శాంతి భద్రతల విషయంలో నిఘా తో పాటు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్ స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకునేల చూడాలని సూచించారు. కొత్త పోలింగ్ కేంద్రాలకు కూడా రూట్ మ్యాప్ పొందుపరిచి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. సి. విజిల్ యాప్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే జిల్లా , రాష్ట్ర స్థాయి బోర్డర్ చెక్ పోస్టుల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా యస్.పి. మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఉంచామని ఎక్కడకూడా అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా శాంతి భద్రతల విషయంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తదుపరి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ అందించారు. ఈ కార్య క్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వీర బ్రహ్మ చారి, కోదాడ సూర్య నారాయణ, హుజూర్ నగర్ జగదీశ్వర్ రెడ్డి , డి.యస్.పి. లు నాగభూషణం, రవి, డిఆర్డీఓ కిరణ్ కుమార్, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, ఏ. డి.ఏ రామారావు నాయక్, డి.హెచ్.ఓ శ్రీధర్, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ వి. రమేష్, టి. పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణలో ఇంకెన్నిసార్లు రాయాలో

మోత్కూరు (ప్రభాతవార్త):



తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులకు తిప్పలు తప్పడం లేదని, ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తూ పల్లెలు వదిలి పట్నాలలో కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతున్నారని, శనివారం గ్రూప్ 1 ప్రిలిమ్స్ రెండు సార్లు రద్దు అవ్వడంతో అభ్యర్థులు మానసికంగా కృంగి పోతున్నారని, తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, మా ఉద్యోగాలు మాకే అనే స్ఫూర్తితో తెలంగాణను సాధిస్తే ఇలా పరీక్షలు రద్దువడం, డిఎస్సీ నోటిఫికేషన్లో అవకతవకలు జరగడం మహా దారుణమని, అభ్యర్థుల భవిష్యత్‌కి ప్రభుత్వమే భరోసా ఇవ్వాలని, బంగారు తెలంగాణలో ఇంకెన్ని సార్లు రాయాలో అని ప్రభుత్వంపై కవి, రచయిత కొంపల్లి నేతాజీ ధ్వజమెత్తారు. ప్రతి నిరుద్యోగి కళ్ళు తెరిచుకొని ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని సామరస్యంగా పరీక్షలు నిర్వహించాలని నేతాజీ కోరారు.

## అంగన్‌వాడీలకు వ్యకాస మద్దతు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త



అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చి వారి ఉద్యోగాలకు భద్రతతోపాటు అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కల్పించేదాకా ఉద్యోగులకు తమ మద్దతు పూర్తిగా ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.వెంటనే ఉద్యోగుల జెఏసిని పిలిపించి వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న, అంగన్‌వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ మాత అభిషేకములు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త



మండలంలోని వాసవి భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.శుక్రవారం సాయంత్రం స్వామి వారి పూజా కార్యక్రమాలలో భాగంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్వతి దేవి అంశ అయిన శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఇదుకుళ్ళ భిక్షమయ్య దంపతుల చేతుల మీదుగా వేదమంత్రాలతో పంచామృతా భిషేకములు, పుష్పాభిషేకములు, కనకాభిషేకములు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు విఘ్నవినాయకుని నవరాత్రి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.మండల పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొని మంత్రపుష్పములతో అమ్మవారిని స్తుతించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు , ఆర్యవైశ్య నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకపూజా మరియు అమ్మవారి అభిషేకములలో భక్తిశ్రద్ధలతో పాల్గొని తీర్థ ప్రసాదాలు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహారం స్వీకరించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవీ భవన్‌లో లక్ష్మి గణపతి హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నందున మండల పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు కోరారు.

## ఘనంగా వినాయక చవితి నిమజ్జన కార్యక్రమం

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలోని రజక యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇండో ఇన్ ఫ్రా డెవలపర్స్ సిడిడి ఎస్‌కె పి ఫౌండేసన్ చైర్మన్ డాక్టర్ పాలెం శివకృష్ణ పాల్గొన్నారు. ఇంద్రియాల వివేకా నంద విగ్రహం నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి టపాకాయలు పేల్చారు. ఈ సందర్భంగా పాలెం శివకృష్ణ మాట్లాడుతూ.. భక్తి భావంతో ఎన్నో విజయాలు సాధించోచ్చని ఆ గణపతి అందరికీ మంచి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల రామకృష్ణ, తంతరపల్లి మహేందర్ గౌడ్, సైదుగాని స్వామి, పైళ్ళ మహేష్, గంగపురం మచ్చగిరి, పంబ మల్లేష్, రజక సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి గోపాల్, చింతల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి గరిషే నరిసంహ, చింతల ఉపేందర్, పెద్దిరెడ్డి శ్రీనివాస్, పెద్దిరెడ్డి కుమార్,



గరిషే మల్లేష్, చింత శివ, పెద్దిరెడ్డి రమేష్, బాలకృష్ణ, పెద్దిరెడ్డి పవన్, ఏపూరి రాజశేఖర్, చింతల రాజశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణయ్య, పెద్దిరెడ్డి ధర్మయ్య, పెద్దిరెడ్డి సురేష్, పెద్దిరెడ్డి వెంకటేష్, పెద్దిరెడ్డి మహేష్, పెద్దిరెడ్డి నరేష్, పెద్దిరెడ్డి పరమేష్, పెద్దిరెడ్డి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):



మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన పాండాల సూరయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో పైళ్ల ఫౌండేషన్ ద్వారా మంజూరైన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని శనివారం గ్రామ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి బాల్ రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, పాండాల వెంకటేష్, అశోక్, మల్లేష్, సుమన్, మల్లేష్, కొయ్యడ సత్తయ్య, మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి చెనుపై గడ్డి మందు పిచికారి చేసిన అనుమాన స్పద వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

వలిగొండ (ప్రభాతవార్త):

మండలంఒలని పులిగిల్ల గ్రామంలోని పైళ్ల తరుణ రెడ్డి, పైళ్ల విష్ణువర్ధన్ రెడ్డిల 22 ఎకరాల భూమిని బుగ్గ శ్రీశైలం 9 ఎకరాలు, 13 ఎకరాల భూమిని మంద భిక్షపతి, బుగ్గ మల్లయ్య, వేముల మదుల కౌలుకు తీసుకొని పత్తి సాగు చేయగా భూ యజమానులకు పడని పైళ్ల పురుశోత్తం రెడ్డి ఎవరు లేని సమయం రాత్రి వేళల్లో గడ్డి మందు పిచికారి చేసి పంట నాశనం చేశారు. అనుమానంతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపటిన పంట నష్టానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## గణేషుని పేరుతో ఓటుకు ధరఖాస్తు

చండూరు/గట్టుప్పల,23సెప్టెంబర్,(ప్రభాతవార్త):



గట్టుప్పల్ మండల కేంద్రంలో గణేషుని పేరుతో ఓటు హక్కు ధరకాస్తు చేసుకున్న సంఘటన అధికారులతో పాటు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్న సమయంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు రావడంతో ఓ వ్యక్తి వినూత్నంగా ఆలోచించారు. ధరఖాస్తులో వివరాలు ఇలా ఉన్నాయి. పేరు గణేష్, అందరి ఇంటిపేరు, తండ్రి శంకర్,అందరి ఇంటిపేరు, లింగం.పురుషుడు, పుట్టిన రోజు 12/05/1900,వయస్సు 123, చిరునామా.గ్రామం కైలాసం, పోస్టాఫీస్ కైలాసం, నియోజకవర్గం మునుగోడు, జిల్లా నల్లగొండ, పిన్‌కోడ్ 500000 చిరునామాతో ఈ నెల 19వ ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. ఫోటో కూడా గణేష్‌ది పెట్టడం విశేషం. కాగా అధికారులు పరిశీలించి ఓటును రిజెక్టు చేసినట్లు తహసీల్దార్ లావణ్య తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,23సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

దేవరకొండ పట్టణంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం నుండి పర్వతరావు చెరువు వరకు రూ60కోట్లతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతీమని,మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు.పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డులలో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బంధీగా అమలవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,వైస్ చైర్మన్ రహత్ అలీ,స్థానిక కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు,మహ్మద్ రైస్, కమిషనర్ వెంకటయ్య,ఏఈ రాజు, పల్లేపు అశోక్, పున్న శ్రీనివాస్, పగిడిమర్రి రఘురాములు, రమవత్ తులిసిరమ్,రమావత్ లాలునాయక్, ,బొడ్డుపల్లి కృష్ణ, ఆదిత్య,పొట్ట మధు, వెంకటయ్య, శ్రీను, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మదుయాష్కిగౌడ్‌పై విష ప్రచారం తగదు

### .... చింతపల్లి సతీష్‌గౌడ్

*దేవరకొండ,23సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



బలహీన వర్గాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత,మాజి ఎంపి మదుయాష్కిపై కొందరు అగ్ర కుల నాయకులు కావాలనే విషం కక్కుతున్నారని బిసి పొలిటికల్ యువజన జెఏసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ధరకాస్తు చేసుకున్నప్పటినుండి నేటి వరకు కొందరు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపిగా పోటీ చేసి గెలిచారని అతను లోకలా అని సతీష్‌గౌడ్ ప్రశ్నించారు.ఒక బిసి బిడ్డ వచ్చేసరికి నాన్‌లోకల్ అని అంతా ఒక్కటయ్యారని అన్నారు. పార్టీకోసం పనిచేసిన వాళ్లయితే రేవంత్‌రెడ్డిని అంగీకరించినప్పుడు మధుయాష్కి విషయంలో అంగీకరించాల్సిందే అన్నారు.బిసి బిడ్డ వస్తానంటే ఇంత కుట్ర చేస్తారా అన్నారు.

## బొడ్డు శ్రీను మృతి బాధాకరం

### ..కంకణాల వెంకట్‌రెడ్డి

*చింతపల్లి,23సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన బొడ్డు శ్రీను మృతి బాధాకరం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నసర్లపల్లి గ్రామంలో బొడ్డు శ్రీను మృతదేహానికి పూలమాలవేసి నివాలళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,8వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, పార్టీ నాయకులు పూల యాదయ్య, సిమర్ల కృష్ణ యాదవ్,ఉప సర్పంచ్ తిరుగుళ్ల శ్రీనయ్య, జల్లెల లచ్చయ్య, మేకల వెంకటయ్య, నల్ల వెంకటయ్య, రాశిక విష్ణు, తోడేటి రవి, సన్నాయిల మల్లేష్, వెంకటయ్య, యాదయ్య, రమేష్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

*కట్టంగూర్,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని భాస్కర్లబావి గ్రామానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరుకానున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడు కొండలు తెలిపారు. ఈమేరకు వివరాలను వెల్లడిస్తూ ఆదివారం ఉదయం ఎమ్మెల్యే చిరుమర్తి భాస్కర్లబావి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ భూమి పూజ చేస్తారని, ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

### ఎంపిపి జెల్లా, జడ్పీటిసి బలరామ్

*కట్టంగూర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*




ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని రామ చంద్రాపురం, మునుకుంట్ల, అక్కలాయిగూడెం, ముత్యాలమ్మగూడెం తదితర గ్రామాల్లో గణేష్ విగ్రహాల వద్ద జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, మల్లెబోయిన కృష్ణ పాల్గొన్నారు.

## టిప్పర్ కిందపడి వ్యక్తి మృతి

### ....న్యాయం చేయాలని బంధువుల నిరసన





*దేవరకొండ,23సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

టిప్పర్ కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మద్యాహ్నం దేవరకొండ పట్టణంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి స్థానిక బస్టాండ్ వద్ద చోటు చేసుకుంది.వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండలం వద్య తండా గ్రామ పంచాయతీ కార్‌బార్ తండాకు చెందిన నేనావత్ పంతులాల్ నాయక్(52) దేవరకొండ పట్టణంలో పంటకు మందులు కొనడానికి షాపు వద్దకు స్కూటిపైవచ్చి ,తిరిగి తన స్వగ్రామం వెళుతుండగా స్థానిక బస్టాండ్ వద్ద కొండమల్లేపల్లి వైపు వెళుతున్న టిప్పర్ స్కూటిని వెనుకనుండఢీకొట్టడంతో పంతులాల్ నాయక్ కిందపడ్డాడు. అతనిపైనుండి టిప్పర్ వెళ్లడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలవడంతో బంధువులు హుటాహుటిన అక్కడికి చేరుకుని న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి గంటకు పైగా నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు సర్దిచెప్పి అక్కడినుండి పంపించి వేశారు. పంతులాల్ నాయక్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.




## 142 జివోను రద్దు చేయాలి

### - టిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*



వైద్యశాఖలో 4వేల పోస్టులను రద్దు చేయాలని ప్రభుత్వం తీసుకొచ్చిన 142 జివోను వెంటనే రద్దు చేయాలని టిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం టిఎన్‌జివోస్ యూనియన్ అనుబంధం ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలోని టిఎన్‌జివో భవనంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జివో 142 ద్వారా వైద్యశాఖలో దాదాపు 4వేల పోస్టులను రద్దు చేయాలని వైద్య శాఖలో పని చేస్తున్న ఎంప్లాయిస్‌ను తగ్గించి అసందర్భమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. వైద్యశాఖ తీసుకున్న ఇట్టి నిర్ణయాన్ని టిఎన్‌జివోస్ యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. నల్లగొండ వైద్యశాఖలో మండలాలలో 1200 మంది ఉద్యోగస్తులు, 1450 మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారన్నారు. వీరి సంఖ్యను పెంచేది పోయి 56 మందిలో సగానికి తగ్గిస్తామని చెప్పడం బాదాకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు జె.శేఖర్‌రెడ్డి, జిల్లా కార ్యవర్గ సభ్యులు అనురాధ, ఫోరం కార్యదర్శి నజీర్, యూసుఫ్, వెంకట్‌రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 25న శ్రీలక్ష్మీనారాయణ మహాయజ్ఞం

*కట్టంగూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

వార్షిక ఏకాదశి శ్రీలక్ష్మీ నారాయణ స్వామివారి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా సప్త ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమం ఈనెల 25వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆలయంలో నిర్వహించబడునని ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు. యజ్ఞోక్రతువులో కూర్చునేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని పూజారి వెల్లడించారు.

## కార్మికుల హామీలు నెరవేర్చాలి

### ...నూనె వెంకటేశ్వర్లు

*చింతపల్లి,23సెప్టెంబర్,(ప్రభాతవార్త):*




మద్యాహ్న భోజన కార్మికుల హామీలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు. వేతనాలు పెంచాలని మద్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా శనివారం చింతపల్లి మండల రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఉద్యోగ భద్రత,కనీస వేతనం 26వేలు,అక్రమ తొలగింపులు తదితర సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దే సైదమ్మ, వెంకటమ్మ, పద్మ,పుష్ప, రాములమ్మ, పార్వతమ్మ, జయమ్మ, జంగమ్మ, అలివేలు,తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు సమిష్టి కృషి చేయాలి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ ఏసీడీపీవో వెంకటమ్మ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడులో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వరక్ష దే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నేటి సమాజంలో ఆడపిల్లలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, అక్రమ రవాణాలో మోసాలు ఎలా జరుగుతున్నవి, వాటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజ్వల సంస్థ ప్రతినిధులు చంద్రయ్య, స్రవంతి ప్రొజెక్టర్ సహాయంతో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు, మహిళలకు అవగాహన కల్పించారు. మహిళల అక్రమ రవాణాను నిరోధించాలన్నారు. బాలికలు మంచి చెడుల స్పర్శలను తెలుసుకోవాలని, ఇతరుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్ బాధితులు 100, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్‌లైన్ 1098కు సమాచారం



ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలు, మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేశబోయిన మల్లమ్మ పాపయ్యయాదవ్, ప్రధానోపాధ్యాయుడు నర్సి రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పారిజాత, అంగన్వాడీ టీచర్లు రేణుక, పద్మ, సునీత, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

నకిరేకల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

నకిరేకల్ పట్టణంలోని 17వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు వంటెపాక నరేష్ తండ్రి వంటెపాక పెద్ద సుందరయ్య మరణించడంతో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. నకిరేకల్ పట్టణంలోని 12వ వార్డులో మల్లెబోయిన నాగయ్య అనారోగ్యంతో మరణించడంతో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నకిరేకల్ పట్టణానికి చెందిన సంతోష్ మాతృమూర్తి కల్లూరి లక్ష్మి రోడ్డు ప్రమాదంలో చేతికి గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి



పట్టణానికి కొండ నరేష్ మాతృమూర్తి పార్వతమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ఆపదలో అపన్న హస్తం సిఎంఆర్ఎఫ్

సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:



అనారోగ్యన కారణంతో అత్యవసర చికిత్స గురించి నకిరేకల్ నియోజకవర్గం, నకిరేకల్ మండల కడపర్తి గ్రామానికి చెందిన కడారి సౌమ్య నకిరేకల్ చిరుమర్తి లింగయ్యకి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 4లక్షల 50వేలు శనివారం నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఓగోడు గ్రామానికి చెందిన యంశైలజకి రూ. 2లక్షలు, తాటికల్ గ్రామానికిచెందిన బి.విజయ్‌కు రూ. 30వేలు, వి.రాజ్యంకు రూ. 18వేలు చందుపట్ల గ్రామానికి చెందిన డి.రవీందర్‌రెడ్డికి రూ. 15వేలు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి అతి కష్టం మీద వైద్యం చేయించుకున్న మరియు చేయించుకుంటున్న వారికి ఆర్థిక సహాయంతో భరోసా అందించేందుకు ముఖ్యమంత్రి కల్పించిన మంచి సదవకాశమని పేర్కొన్నారు.

# మంచి మానవీయ సమాజాన్ని నిర్మించాలి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త




మహిళల అక్రమ రవాణాను నిరోధించి, మంచి మానవీయ సమాజాన్ని నిర్మించాలని సర్పంచి రత్నం పుష్పమ్మనర్సింహ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వరక్ష దే కార్యక్రమాన్ని నిర్వహించారు.నేటి సమాజంలో ఆడపిల్లలు, మహిళలు,చిన్నారులపై జరిగే అఘాయిత్యాలు,అక్రమ రవాణాలో మోసాలు జరిగే విధానం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజ్వల సంస్థ ప్రతినిధులు చంద్రయ్య, స్రవంతి ప్రొజెక్టర్ సహాయంతో బాలికలు, మహిళలకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా పరిస్థితులను సముచితంగా ఎదుర్కోవడం వంటి వాటిపై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొండకింది అంజిరెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ పారిజాత, అంగన్వాడీ టీచర్లు మండలోజు లక్ష్మమ్మ, బండమీది శమంత, బత్తుల ఇందిర, రాచకొండ కళమ్మ, ఆశా కార్యకర్తలు నమ్ముల శశికళ, బుస్సు శంకరమ్మ, చెరుకుపల్లి లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

# హెచ్ఆర్‌డి ఛలో నల్లగొండ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: హెల్త్ కేర్ రిఫార్మ్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ హెచ్ఆర్‌డిఏ సమావేశంలో స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల యందు 13పోస్టులకు హెచ్ఆర్‌డిఏ ప్యానల్ నందు 13 మంది డాక్టర్స్ పోటీలో ఉన్నారు. తెలంగాణలో ఉన్న 48వేల మంది డాక్టర్స్ ఓటు ద్వారా ఎన్నుకుంటారు. మన నల్లగొండ డాక్టర్ శ్రీకాంత్ జుకూరి బ్యాలెట్ నెంబర్ 77 పోటీలో ఉన్నారు. ఈ సమావేశంలో హెచ్ఆర్‌డిఏ 13 మంది మెంబర్లు పాల్గొని మెనిఫెస్టోను విడుదల చేశారు.ఇందులో 250 మంది సీనియర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ మహేష్ డాక్టర్ రాజుకుమార్ డాక్టర్ కిరణ్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి పాల్గొన్నారు.



# ఇక అగ్రకుల పురుషాధిపత్యం పోయి అగ్రకులాల మహిళాధిపత్యం షురు

గుర్రంపోడ్, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును నిరసిస్తూ గుర్రంపోడ్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ధర్మ సమాజ్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మహారాజ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో పెట్టినటువంటి 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఏదైతే ఉందో మరి ఈ రాష్ట్రంలో ఈ దేశంలో నూటికి 93శాతం ఉన్నటువంటి బిసి ఎస్సి,ఎస్టీ మత మైనార్టీల వాటా ఎంత ఈ వాటా తెలవకుండా ఈ బిల్లుకు పూర్తి వ్యతిరేకంగా ధర్మసమాజ్ పార్టీ ఉద్యమాన్ని లేవనెత్తుతుందని హెచ్చరించడం జరిగింది. రాబోయే రోజులలో అగ్రకుల పార్టీలకు మహిళలే బుద్దిచెబుతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహేష్ మహారాజ్, కో కన్వీనర్ బిక్షం మహారాజ్, యాదగిరి మహారాజ్, కిరణ్ మహారాజ్, మండల కమిటి సభ్యులు శోభన్ మహారాజ్, కొండల్ మహారాజ్, యాదగిరి మహారాజ్, నాగార్జున మహారాజ్, శంకర్ మహారాజ్, సైదులు మహారాజ్,నరేష్ మహారాజ్,వివిధ గ్రామాల అధ్యక్షులు ధర్మసమాజ్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# గణేష్ నిమజ్జనం

గుర్రంపోడ్, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని గల మునింకానిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు ముగించుకొని అన్నదానం మరియు గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ యువత అంతా కోలాటాలతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ గణేష్ నిమజ్జనం కార్యక్రమం చేశారు. గణేష్ లడ్డు వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో లడ్డు రూ. 61,116,లడ్డును రాజబోయిన లింగయ్య మరియు కలశం శంభుపంచ వేలం రూ. 3,116ఇట్టి కలశంను బొమ్ము కొండలు తండ్రి సైదులు కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

చండూరు,23సెప్టెంబర్,ప్రభాతవార్త:

చండూరు మండలం శిరిదేపల్లి గ్రామానికి చెందిన బొల్లం మారమ్మ శుక్రవారం సాయంత్రం అకాల మరణం చెందగా, గ్రామంలోని కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. వెంకట్ రెడ్డి శనివారం మృతురాలి నివాసానికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎమ్మెల్యే పంపించిన 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్యాంసుందర్,అన్నేపాక లక్ష్మయ్య, బొల్లం ఆంజనేయులు, బొల్లం స్వామి,బొల్లం లచ్చయ్య,బొల్లం సైదులు,కర్నాటి పరమేష్,తదితరులు ఉన్నారు.



# పలు కుటుంబాలకు ఎంపి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం







**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** నల్లగొండ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన వారితోపాటు ఆపదలో ఉన్న పలు కుటుంబాలకు భువనగిరి ఎంపి, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ రూ.90 వేలు ఆర్థిక సహాయం చేశారు. స్థానిక పార్టీ శ్రేణుల ద్వారా శనివారం ఆ కుటుంబాలను పరామర్శించి సహాయం అందజేశారు. 41వ వార్డులో మూడు కుటుంబాలకు రూ.50వేల ఆర్థిక సహాయం... నల్లగొండ పట్టణంలోని 41వ వార్డులో అనారోగ్యంతో మృతి చెందిన వారితోపాటు ఆపదలో ఉన్న పలు కుటుంబాలకు భువనగిరి ఎంపి, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ రూ.90 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. వార్డు లోని పిన్నపురాళ్ల పుల్లయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, స్థానిక వార్డ్ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి పుల్లయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.20వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా 41వ వార్డులోని పద్మావతి కాలనీలో రంగనాథ్ అనే వ్యక్తి కుమారుడు మృతి చెందగా అతని కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.20 వేల ఆర్థిక సహాయం...41వ వార్డులో జింజిరాల సత్తయ్య అనే వ్యక్తి పక్షవాతంతో బాధపడు తుండగా ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆ కుటుంబానికి రూ.20 వేల సహాయం చేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శనివారం వారి నివాసానికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపి కోమటిరెడ్డి పంపిన రూ.20 వేల నగదును వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేసాని వేణు గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గాలి నాగరాజు తదితరులున్నారు. కనగల్ మండలంలో ...కనగల్ మండలంలోని కట్టవారిగూడెంలో చింతల సూరయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబానికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.20వేల సహాయం చేశారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డిలు సూరయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.20 వేలు అందజేశారు. చెన్నారంలో... కనగల్ మండలం చెన్నారం గ్రామంలో కంబాలపల్లి రమేష్ గత కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. అతని కుటుంబానికి ఎంపి కోమటి రెడ్డి వెంకటరెడ్డి రూ.20 వేలు సహాయం చేశారు. మండల పార్టీ అద్యక్షుడు అనూప్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకటరెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డిలు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రమణరెడ్డి, రాజాలు, వీరమల్ల సతీష్‌గౌడ్, పెద్దులు, చారీ, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన అండర్ -17 గురుకుల జిల్లాస్థాయి క్రీడలు

ఉత్తమ ప్రతిభచూపి జాతీయస్థాయికి ఎదగాలి



**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మహాత్మాజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాసంస్థల అధ్వర్యంలో ఈనెల 21 నుండి 23 వరకు మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన అండర్–17 జిల్లాస్థాయి గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.సకినా తెలిపారు. గత మూడు రోజులుగా జిల్లాలోని 12 గురుకుల పాఠశాలకు చెందిన ఔత్సాహికులైన బాలికలు వివిధ విభాగాల్లో తమ సత్తా చాటారు. క్రీడల అతిద్య పాఠశాల శ్రీనివాస్‌నగర్‌లోని ప్రిన్సిపల్ కె.నర్సింహ్మారెడ్డి అధ్వర్యంలో క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శనివారం నిర్వహించిన ముగింపు క్రీడల్లో కబడ్డీ విభాగంలో ఎన్.ఉషారాణి జట్టు ప్రథమ(సింగిరెడ్డిపాలెం), గాయత్రి జట్టు ద్వితీయ(దామరచర్ల), చదరంగం విభాగంలో మధుప్రియ ప్రథమ(మోటకొండూర్), సాయి జాహ్నవి, ద్వితీయ(చందుపట్ల), క్యారమ్‌బోర్డు విభాగంలో స్పందన, ఇందు ప్రథమ(అప్పాజిపేట) భవాని,విఘ్నేశ్వరి ద్వితీయ(దేవరకొండ), లాంగ్‌జంప్ విభాగంలో ప్రథమ జాహ్నవి.జి.స్పందన ద్వితీయ(తుమ్మడం), గాయత్రి తృతీయ(దామరచర్ల), హైజంప్ విభాగంలో కె.గౌరీ ప్రథమ(మోటకొండూర్), జి.స్పందన ద్వితీయ(తుమ్మడం), ఎన్.తనుశ్రీ తృతీయ(దేవరకొండ), 1500 మీటర్ల పరుగు పందెంలో దుర్గాభవాని ప్రథమ(తుమ్మడం), వైష్ణవి తృతీయ(ముద్దిరాల), పూజ తృతీయ(మునుగోడు), వాలీబాల్ విభాగంలోఅశ్విని టీం ప్రథమ(దామరచర్ల), పి.రేవతి టీమ్ ద్వితీయ(మద్దిరాల) వివిధ విభాగాల్లో ప్రతిభచూపిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారికి క్రీడల పట్ల ఉన్న అభిరుచి గుర్తించి, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పాఠశాల స్థాయిలోనే క్రీడలు ప్రోత్సాహించాలన్నారు. అన్ని విభాగాల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందిస్తూ గెలుపు ఓటములను సమానంగా తీసుకొని, గెలుపు మరింత బాధ్యతలు పెంచుతుందని, ఓటమి స్ఫూర్తితో గెలుపుకు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఇందిరారెడ్డి, ఉపాధ్యాయురాలు సరళ, పిఇటిలు శాంతి,శ్రీలత, స్వాతి, శోభ, నవనీత, వీణ, విజయ, లావణ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది : ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 23 :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియా లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో నోముల ఎన్ఎల్ పౌండేషన్ అధ్వర్యంలో గురుపూజ దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానోత్సవ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలు అందించిన 200 మంది ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులను ఉపాధ్యాయుడు తన తరగతి గదిలో క్రమ శిక్షణతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగే విధంగా సామాజానికి అందించడంలో ఉపాధ్యాయుని పాత్ర వెలకట్టలేనిదన్నారు. తన తండ్రి నోముల నర్సింహాయ్య అశయ సాధన కోసం పేద విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకులను గౌరవించుకున్నప్పుడే వాళ్లకు గౌరవం ఇచ్చినట్లు అవుతుందనే నమ్మకంతో ఉపాధ్యాయులను సన్మానించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, కర్ణ బ్రహ్మారెడ్డి, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, కాశీం, మంచికంటి



మధు, కృష్ణారెడ్డి, ప్రభాకర్, రవినాయక్, చెరుపల్లి ముత్యాలు, వెలుగు రవి, ఎమ్ఈవో బాలాజీనాయక్, బాలునాయక్, తరి రాము, రాపోలు పరమేష్, మండలి రవికుమార్, సింహాద్రి, కట్టేబోయిన సైదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



**మునుగోడు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గూడపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న 3 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని శనివారం స్థానిక ఎస్ఐ సిహెచ్.వెంకటేశ్వర్లు దాడులు నిర్వహించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండకు చెందిన రమావత్ లాలి, రామావత్ సర్య ఇరువురు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిసి పట్టుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ,23సెప్టెంబర్,ప్రభాతవార్త :** సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో రూ.కోట్లతో నిర్మిస్తున్న దోభిఘాట్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం బిసి బంధు ద్వారా లక్ష రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వారికి అండగా ఉంటానని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ,స్థానిక కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, మహ్మద్ రైస్, కమిషనర్ వెంకటయ్య,ఏఈ రాజు, పల్లేపు అశోక్, పున్న శ్రీనివాస్, పగిడిమర్రి రఘురాములు, అర్వపల్లి నర్సింహ, బొడ్డుపల్లి కృష్ణ, ఆదిత్య,పొట్ట మధు, రజక సంఘం నాయకులు అంజయ్య, ఒడపల్లి యాదగిరి, రేవల్లి వెంకటయ్య, శ్రీను ,రాంబాబు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో
# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన యువనేత అంతటి రామకృష్ణ

**కట్టంగూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు అంతటి రామకృష్ణ గారి ఆధ్వర్యంలో 50 మంది యువకులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ యువత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కష్టించి పనిచేసి బిఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని,వారికి తగిన గుర్తింపు తప్పకుండా ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో యర్కల లక్ష్మణ్, చనగోని రవితేజ, అంతటి రామకృష్ణ, అంతటి శివ, అంతటి శ్రీకాంత్, ఐతగోని శ్రీకాంత్, గట్టిగొర్ల సురేష్, పల్స తిరుమలేష్,అంతటి బాలు,పోగుల రాజు తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,జడ్పీటిసి తరాల బలరామ్,మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి,పార్టీ నాయకులు బెల్లి సుధాకర్,అంతటి శ్రీను, అంతటి గణేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు డాక్టర్లే దేవుళ్లు..

- మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఈఎన్‌టి రాష్ట్రస్థాయి సదస్సులో ఎమ్మెల్యే భాస్కర్‌రావు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, డాక్టర్ శేఖర్‌రెడ్డి

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రస్తుత అధునిక సమాజంలో కనిపించే దేవుళ్లు డాక్టర్లని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డు గల ఎస్పికన్వెన్షన్‌హాల్‌లో రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఈఎన్‌టి రాష్ట్రస్థాయి 8వ సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి మన్నలు పొందాలన్నారు. ప్రజలకు డాక్టర్లే దేవుళ్లని, చికిత్స కోసం వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి, చదివిన చదువుకు డాక్టర్ వృత్తికి న్యాయం చేయాలని కోరారు. వైద్య ఆరోగ్య సేవలతో మిర్యాలగూడ పట్టణానికి మంచి గుర్తింపు తీసుకరావాలన్నారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిని వినియోగంలోకి తీసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర సదస్సుకు అసోసియేషన్ అధ్యక్షులు రమణ, ప్రధానకార్యదర్శి రమేష్, డాక్టర్ ఇమ్మానుయేల్, శంకర్‌కుమార్‌వర్మ, రామాంజనేయులు, సుబ్రహ్మణేశ్వర్, ఈఎన్‌టి అసోసియేషన్ అర్గనైజింగ్ కోశాధికారి డాక్టర్ రాకేష్, డాక్టర్ నాగవర్ధన్‌రెడ్డి, డాక్టర్ వంశీ, పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు టి.శరత్‌బాబు, ముఖ్వా రామారావు, డాక్టర్ రోహిత్, సంపత్‌చంద్రప్రసాద్, మోహినిష్‌గ్రోవర్ తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్లను అకట్టుకున్న స్టాల్స్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో తొలిసారిగా రాష్ట్రస్థాయి 8వ ఈఎన్‌టి సదస్సులో రాష్ట్రంలోని 33 జిల్లాల నలుమూలల నుండి సుమారు 500 మంది ఈఎన్‌టి డాక్టర్లు, వైద్య నిపుణులు, వైద్యకళాశాలల ప్రొఫెసర్లు, హెచ్‌ఓడిలతో పాటు పిజి విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు. అత్యాధునిక నూతన టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చిన వైద్య పరికరాలు, లేపరోస్కోపిక్ నూతన పరికరాలు మిషన్లు, అత్యాధునిక వినికిడి యంత్రాలకు సంబంధించిన సుమారు 54 స్టాల్స్‌ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పిజి విద్యార్థులకు, పేద ప్రాంతాల నుండి తరలివచ్చిన డాక్టర్లకు ఎంతగానో అకట్టుకున్నాయి. మిర్యాలగూడకు చెందిన సీనియర్ డాక్టర్లు టి.శరత్‌బాబు, డాక్టర్ ముఖ్వా రామారావు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించారు. ఈఎన్‌టి నూతన వైద్య విధానంపై విశేష అవగాహన మిర్యాలగూడలో జరుగుతున్న ఈఎన్‌టి రాష్ట్రస్థాయి 8వ సదస్సులు నూతన వైద్య విధానం, శస్త్ర చికిత్సలు నిర్వహణపై బెంగుళూర్, కేరళ తదితర ప్రముఖ వైద్య నిపుణులచే ప్రతి అంశం స్క్రీన్‌పై ప్రదర్శించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. నిపుణులు వివరించిన తీరు పిజి విద్యార్థులను ఎంతోగాను అకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, రైతు బంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



పుస్తకాన్ని అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, డాక్టర్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న పిజి విద్యార్థులు

## జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో వినికిడి సమస్యపై అవగాహన కార్యక్రమం




**భువనగిరి ప్రభాతవార్త:** ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రభుత్వ ఇఎన్‌టి హాస్పిటల్, కోటి హైదరాబాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహాత్మ జ్యోతి బా పూలే బీసీ సంక్షేమ పాఠశాల ఫర్ ఎక్స్‌లెంట్, అనంతారం సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా వినికిడి సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని, విద్యార్థులకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మారుతీ దేవి మాట్లాడుతూ.. విద్యార్థులు వినికిడి సమస్య రావడానికి గల కారణము ఇతర కారణాల కన్నా హెడ్ ఫోన్స్ అతిగా వాడడము అజాగ్రత్తల వలన వినికిడి సమస్యలు తలెత్తుతున్నాయని దీనికై మంచి ఆరోగ్య సూత్రాలు పాటించి నివారించుకోవాలని కోరారు. అవగాహన కార్యక్రమం అనంతరం హైదరాబాద్ ఇఎన్‌టి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్స్ సిహెచ్.రాజశేఖర్, డాక్టర్ షరీఫ్, బొల్లెపెల్లి పల్లె దవకాణా వైద్యాధికారి మురళి, ఇతర వైద్య సిబ్బంది విద్యార్థులకు మెడికల్ క్యాంపు ద్వారా వైద్య సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కే.మురళీ మోహన్, యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎం హెచ్ఓ యశోధ, డాక్టర్ వాసంతి, ఆశ వర్కర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్‌రెడ్డి, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్తం లోకి వేముల ప్రవేశం ఖరారు



రేవంత్ సమక్షంలో అనుచరుల చేరిక

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** నకిరేకల్ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరిక ఖరారయింది. శనివారం ఆయన జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల గాంధీల సమక్షంలో పార్టీలో చేరనుండగా వారు అందుబాటులో లేకపోవడంతో ఆయన చేరిక వాయిదా పడిందని అనుచర వర్గం తెలిపారు. కాగా రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో వేముల గెలుపుకు కృషి చేస్తామని ఆయన అనుచరులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో నార్కట్‌పల్లి మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, చెర్వుగట్టు దేవస్థాన మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి, వేముల నర్సింహ్మ, బింగి మహేశ్, సిద్దగోని స్వామి గౌడ్, గాయం శ్యాంసుందర్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు, పల్లగొర్ల లింగయ్య యాదవ్, మట్టిపల్లి శ్రీను యాదవ్, మేడబోయిన రాంబాబు యాదవ్, బోడ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది వేముల వీరేశం అనుచరులకు తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ నుండి గెలుపొందిన చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్‌లోకి చేరగా టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇప్పుడు కాంగ్రెస్ గూటికి చేరడం పలువురు విశ్లేషకులను విస్మయానికి గురి చేస్తుంది. ఇది ఎటువంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో చూడాలని ప్రజలు నిరీక్షిస్తున్నారు.

# తప్పుడు ప్రచారం ఆపాలి : పల్లా దేవేందర్‌రెడ్డి



అంగన్వాడీల ర్యాలి, ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**దేవరకొండ, 23సెప్టెంబర్, ప్రభాతవార్త:** అంగన్వాడీల సమ్మెపై రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ తప్పుడు ప్రచారం ఆపాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె వెంకటస్వామిలు అన్నారు. దేవరకొండలో జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మెలో భాగంగా 13వ రోజు శనివారం దేవరకొండలో భారీ ర్యాలి నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 13రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకుండా తప్పుడు లెక్కలతో రాష్ట్ర మంత్రి ప్రెస్ మీట్ పెట్టడం సరికాదన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, శ్రమకుతగ్గ వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెడింగ్ బిల్లుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కోశాధికారి జె.వెంకట్‌రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్స్, అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వణం రాధిక, ఉపాధ్యక్షులు అరుణ, ప్రాజెక్ట్ నాయకులు నాగమణి, శాంతాబాయి, మణెమ్మ, స్వప్న, ప్రభావతి, సుజాత, విజయ, చంద్రకళ, ఎల్లమ్మ, లావణ్య, బాగ్యమ్మ, జ్యోతి, గోపిక, విజయకుమారి, రాజమణి, నీలా, సంధ్య, ఫాతిమా, మంగా, రమా వెంకట్, శాంతాబాయి, సువార్త, పార్వతి, లక్ష్మి, కవిత, బొడ్డుపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:**

వట్టే జనాయ్య యదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని బీసీ వైపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పోడే రామచంద్రయ్య యాదవ్ అన్నారు. పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు శనివారం గాందీనగర్‌లోని జానయ్య యాదవ్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో జానయ్య యాదవ్ గొప్ప నాయకుడిగా ఎదిగాడని వారి ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రకుల నాయకులు ఆయనపై అక్రమకేసులు పెట్టించారని ఆరోపించారు. ఒక బిసి నాయకుడిపై పెట్టిన అనేక కేసులకు సూర్యాపేటలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బహుజనులను ఎన్నాళ్లు అగ్రకుల నాయకులు అణగదొక్కుతారని ప్రశ్నించారు. సూర్యాపేటలో ప్రజాస్వామ్యం చచ్చిపోయినట్లుగా పోలీసులు ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ యదవులు రాజకీయంగా ఎదగాలని పలుమార్లు ప్రగతి భవన్‌లో కోరినప్పటికీ మంత్రులు ఎమ్మెల్యేలు యదవులను రాజకీయంగా అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. యదవులు కాసే గొర్రెలను గ్రామ దేవతలకు బలిస్తే అగ్రకుల నాయకులు యాదవులను రాజకీయంగా బలి తీసుకుంటున్నారని



ఆరోపించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. ఎక్కడ అక్రమాలు చేయలేదని 9సంవత్సరాలు వెనకేసుకొని తిరిగిన మంత్రి నాడు అక్రమాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి నాయకులను వాడుకుంటున్న అగ్రకుల నాయకులు అనంతరం వారి పైన కేసులు పెట్టడం ఆనవాయితీగా మారింది అన్నారు. అందుకోసం తెలుగు రాష్ట్రాల్లో ఒక లీగల్ సెల్లుని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వట్టే జానయ్య కుటుంబానికి ఆయన మద్దతు దారులకు బి.సి.వై.పి నాయకత్వం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌ల నూతన కమిటీ సమావేశం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

అక్కపెల్లి మండలం కేంద్రానికి చెందిన ఫోటో, వీడియో గ్రాఫర్‌ల నూతన కమిటీ ఎన్నిక సమావేశం మండల కేంద్రంలోని జేఎం గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు బీమిడి మాధవరెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యూనియన్ అధ్యక్షుడిగా ధ్యానబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి కసరబోయిన నాగరాజు, కోశాధికారిగా భూక్యా రమేష్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఇటీవల కాలులకు శస్త్ర చికిత్స పొందుతున్న భూక్య రమేష్‌కు కుటుంబ భరోసా పథకం ద్వారా రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ తరుపున రూ.10వేలు ఆర్థిఖ సహాయం అందజేశారు. అనంతరం అక్టోబర్ 6,7,8 తేదీల్లో నాగోల్ హైద్రాబాద్‌లో జరిగే ఫోటోగ్రాఫర్‌ల పండుగ, ఫోటో ఎక్స్‌ఫో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా గౌరవ

అధ్యక్షురాలు ఏశాల శారద, జిల్లా కోశాధికారి తాళ్ళ కుమారస్వామి, గౌరవ సలహాదారు శివరాంరెడ్డి, బీబీ నగర మండల అధ్యక్షుడు యాస నర్సింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, పసుల



సత్యనారాయణ, మండల సభ్యులురాగుల వెంకటేష్, సిద్దేంకి మహేష్, ఆకుల శ్రీనివాస్, చందర్‌నాయక్, కొండల్, సురేందర్‌చారి, భాస్కర్‌నాయక్, వీరు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు,ఈడీ శ్యాంసుందర్

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చామాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు చామాపూర్ గ్రామంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తామన్నారు. అందులో భాగంగా చామపూర్ గ్రామంలోని దళిత కుటుంబాలకు దళిత బంధుపై అవగాహన కల్పించారు. మండలాధ్యక్షులు బోట్ల యాదయ్య పాల్గొని మాట్లాడుతూ.. దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, దళిత బంధు పథకం ద్వారా దళిత కుటుంబాలలో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. చామాపూర్ గ్రామ దళిత కుటుంబాల తరపున కేసీఆర్‌కు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సూపరిండెంట్ శ్రవణ్‌కుమార్, ఎంపీడీఓ వీరాస్వామి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, మాజీ



జెడ్పీటీసీ గంగపురం మల్లేష్, మాజీ ఎంపీటీసీ ఏనుగు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, దళిత కుటుంబాలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్ధుల జీవితాల్లో వెలుగులు

**మోత్కూరు ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల కృసితోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దాచారం ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, స్థానిక అండెం రామ్‌రెడ్డి, సత్తెమ్మల స్మార్కార్థం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.. గురువుల కృషివల్లే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. అలాంటి కృషి చేసిన ఉపాధ్యాయులను అందరూ గుర్తుంచుకునే విధంగా గురుపూజోత్సవము నిరవ్హఇంచి సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను మరవరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు అండెం దయాకర్ రెడ్డి, అండెం సుధాకర్ రెడ్డి, దుర్గాప్రసాద్, ఆకవరం వల్లభాయ్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరం శ్రీనివాస్ రెడ్డి, మధ ుసూదణ్ రెడ్డి, వీరయ్య, ఆనంద్, యాదయ్య, యగ్నేష్, నరేందర్, వెంకటేశ్వరరావు, కు మారుల



పాటు అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, నర్మదా, విశ్రాంత సీటీపీఓ యాదలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ఎన్ చారి పాల్గొన్నారు.




# సాంప్రదాయాలను పరిరక్షించాలి

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని 25.27.34 వార్డులతో పాటు మండలంలోని దుబ్బతండా, జంకుతండా మండలపాల వద్ద టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. అనంతరం గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల వెంకన్నయాదవ్ మాట్లాడుతూ సాంప్రదాయాలను కొనసాగిస్తూ పరిరక్షించాలని, గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్నయాదవ్, మెరుగు శ్రీనివాస్, సోషల్‌మీడియా కన్వీనర్ కడారి వెంకట్‌యాదవ్, జానపాటి రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్, రోహిత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండల కేంద్రంలోని డబల్‌బెడ్‌రూం ఇండ్ల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పల్లెపాటి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం వారిని నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పరాశ్ట అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# బియ్యం సాయం చేసిన స్వాతి చికెన్ సంటర్ కేదారి

**రాజాపేట ప్రభాతవార్త**

రాజాపేటలోని మృతిచెందిన ఎక్కలదేవి అనసూయ కుటుంబానికి శనివారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50కిలోల బియ్యాన్ని అందజేసిన కుటుంబ సభ్యులను పరిమర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు లక్ష్మయ్య, గోపి, ఉపేందర్, రాజు, నరసింహులు, బాలకిషన్, అనిల్ తదితరుల పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తల కేనా సంక్షేమ పథకాలు: మట్టిపెల్లి సైదులు



**మోతె, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీ బందు, పింఛన్లు, మైనార్టీబందు, గృహలక్ష్మి, డబల్‌బెడ్‌రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరియైన పద్ధతి కాదని అధికార పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు హెచ్చరించారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ముందు అర్హులైన పేదలందరికీ దళిత బందు, బీసీ రుణాలు, గృహలక్ష్మి ఇండ్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, పింఛన్లు, ఇవ్వాలని అధికార పార్టీ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ సోమపంగు సూరయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కంపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నాయకులకు తప్ప అర్హులకు లేవు



**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు సీపీఎం పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీనియర్ అసిస్టెంట్ బండి కృష్ణారెడ్డికి శనివారం మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో పేదలను మోసం చేయడం కోసం సంక్షేమ పథకాలు పెట్టి పార్టీ నాయకులకి తప్ప అర్హులైన వారికి ఇవ్వకపోదంతో పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే దళిత బందు, గృహలక్ష్మి, బీసీ బందు ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, మామిడి ఆంజనేయులు, గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
మండలంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరింది. సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు రావలసిన రూమ్ రెంట్స్, గ్యాస్ బిల్లులు, రేషన్ షాపు ట్రాన్స్పోర్ట్ చార్జీలు అందించాలని మూడు సంవత్సరాలుగా ఎండాకాలంలో ప్రభుత్వ సెలవులు లేకుండా ఇచ్చిన జీవో నెంబర్ 14, 19, 8 వెంటనే రద్దు చేయాలని ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో చేర్చుకోవద్దని ఉత్తర్వులు జారీ చేయాలని ప్రమాద బీమా సౌకర్యం టీచర్‌కి 10 లక్షలు ఆయాకు ఐదు లక్షలు ఇవ్వాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆన్లైన్ పనులను రద్దు చేయాలని వాటిబదులు అంగన్వాడి ఉద్యోగులకు పాన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుంజా వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్ల సంఘం జిల్లా కన్వీనర్ బొలిశెట్టి బాస్కరమ్మ, మంగ, లక్ష్మి, లలిత, నీలమ్మ, విజయ, వసంత, జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

**ఆలేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలోని అధికారులందరూ సిద్దంగా ఉండాలని యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్, ఆర్ఓ వీరారెడ్డి సూచించారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం సెక్టోరియల్ అధికారులు, నోడల్ అదికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అదికారులందరూ సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శివరాంరెడ్డి, ఆలేరు తాసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్, డీటీ ప్రణయ్, మండల తాసిల్దార్ స్థానిక ఏఎస్ఐ రవికుమార్, ఆర్ఐ నరేందర్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి క్యాన్ల పంపిణీ

**ఆలేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
ఆలేరు మున్సిపల్ పరిధిలో పలు వార్డులో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఎంఎ ఏజాజ్ ఆద్వర్యంలో ఇంటింటికి మంచినీటి క్యాన్లు పంపినీ చేశారు.



# విద్యుత్‌షాక్ తో ఎద్దు మృతి

**ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామానికి చెందిన భూతం ఉప్పలయ్యకు చెందిన ఎద్దు శనివారం మేత మేసుకుంటూ 25కేవీ ట్రాన్సఫారమ్ వద్ద కరెంట్ షాక్ తగిలి మృతి చెందినది దీని విలువ 70 వేల రూపాయలు ఉంటుందని చేను పనులు చేసే సమయంలో మృతి చెందటంతో చేసిన శ్రమంతా వృదా అయిపాయె అని చాలా ఆవేధన వ్యక్తం చేసినట్టు గ్రామస్తులు తెలిపారు.

# పనిచేసే సర్కార్‌కు అండగా ఉండాలి

**ఆలేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



పనిచేసే సర్కారుకు అండగా ఉండాలని అడగక ముందే వరాలిచ్చే సీఎం కేసీఆర్ గొప్ప మనిషి అని ఎమ్మెల్యే సునీత కొనియాడారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కే ఒటు వేసి ఆయన సారద్యంలోని సర్కార్‌కు పట్టం గట్టాలని పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక రజక సంఘం స్థలంలో రెండు కోట్ల రూపాయల నూతన సదుపాయంతో దోబి ఘట్‌ను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేస్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐ వీరశేఖర్‌కు సన్మానం

**త్రిపురారం,23సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మండల నూతన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల ఉద్యోగ బాధ్యతులు చేపట్టిన కైగూరి వీరశేఖర్‌ను స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలికుని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిలి శ్రీనివాస్ బైరం కృష్ణ, ఇండ్ల నాగరాజు, చింతకాయల యాదయ్య, కిషన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అదేవిదంగా బిజెపి నాయకుకాలు కంకణాల నివేదితా రెడ్డి ఎస్ఐ కె. వీరశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# సంస్కృతి సంప్రదాయాలను గౌరవిద్దాం

**త్రిపురారం,23సెప్టెంబర్,ప్రభాతవార్త:**



జమానవాళి మనుగడ దైవత్వంతో ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ హిందూ మత సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని బిజెపి జిల్లా నాయకురాలు కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాబుసాయిపేట, పెద్దదేవులపల్లి గ్రామాలలో పలు దేవాలయాలతో పాటు విఘ్నేశ్వర మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మనుషులందరూ ఒక్కటేనని ,సర్వమానవాళి సౌభ్రాతృత్వమే మనందరికి శ్రీరామరక్ష అన్నారు. అనంతరం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేసే కరపత్రాలను ఇంటింటికి పంపిణి చేశారు. రాష్ట్రం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, గోపి రామకృష్ణ, జ్యోతి, సంతోష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ:**
మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నర్లకంటి గూడెంలో ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్త గండికోట సైదులు కుటుంబాన్ని శనివారం ఆమె పరామర్శించారు. మృతుడి కుటంబాన్ని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందన్నారు.

# విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావం పెంపొందించాలి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావం పెంపొందించాలని పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అరబిందో ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు వినాయక విగ్రహం వద్ద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగయ్య, స్వప్న, జాన్‌బి, స్వరూప, శ్రీలత, బుచ్చయ్య, రవి, సాజిత్, బాజీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయక నవరాత్రి త్సు వాఉల అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయంగా ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గణనాధునికి పూజలు చేయగా నంగునూరు సోమయ్య, ప్రణవి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళ హారుతలతో పూజలు చేశారు. అంతకుముందు రోజు రాత్రి ఆర్యవైశ్య మహిళలు శ్రీ లలిత సహస్ర నామార్చన పారాయణ కార్యక్రమం సమూహిక కుంకుమార్చనలు భజన కార్యక్రమాన్ని సామూమికంగా చేపట్టారు. ఆర్యవైశ్య మహిళలు కూడా భజన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. అనంతరం తీర్థప్రసాద వితరణ, సామూహికంగా అల్పాహార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మహిళలు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయంగా శాస్త్రోక్తంగా నిరాడంబరంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ రామకృష్ణ సాయి మందిరంలోని నవరాత్రి ఉత్స వాల వినాయకుడు ప్రత్యేక పూజలు భజనలు విశేష కార్యక్రమాలు



నిత్యం జరగడం పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, నంగునూరు సత్యనారాయణ, రాజు, సోమయ్య, బెజుగం నాగభూషణం, సంతోష్, బెజుగం శ్రీనివాసులు, మాశెట్టి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, పులిగిల్ల శ్రీనివాసులు, బెజుగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం చిత్రాన్న మహా నైవేద్య పూజా కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ప్రభుత్వం ఫోటో వీడియో గ్రాఫర్లకు చేయూతనివ్వాలి

**రాజాపేట ప్రభాతవార్త:**

ప్రభుత్వం వీడియో, ఫోటో గ్రాఫర్లకు చేయూతనివ్వాఆనలి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుల మాధవరెడ్డి కోరారు. రాజపేట మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిర్రు శీను వాసులు ఆధ్వర్యంలో శనివారం రాజపేట గాంధీ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోటో ఎక్స్పో కార్యక్రమమును అక్టోబరు 6, 7, 8 తేదీల్లో కేబీఆర్ కన్వెన్షన్ హాల్ ఎల్బీనగర్ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు, విజయవంతం చేయాలని, అందుకు సంబంధించిన పోస్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి రాజాపేటమండల అసోసియేషన్ సభ్యులతో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిలాన అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలని, ఈ ఆధునిక టెక్నాలజీలో సెల్ ఫోన్లు జీఎస్టీల రూపంలో ఫోటోగ్రాఫర్లకు ఎంతో నష్టం జరుగుతున్నదని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఫోటోగ్రాఫర్‌లు ప్రభుత్వం సహాయం చేయాలని, ప్రతి ఫోటోగ్రాఫర్‌కి రాష్ట్ర ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుమారస్వామి, ఉపాధ్యక్షులు చాట్లపల్లి సిద్దులు, కోశాధికారి ఎలగందుల శ్రీనివాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు బిర్రు సురేష్



పెంట రాజు, మండల సభ్యులు కటకం శ్రీనివాసు, ఐరన్ నరసింహులర, మల్యాల భరత్, బింగి శివ, ఉపేందర్, శేఖర్, కరుణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు రాజాపేట మండల పక్షాన చేనేత శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయక నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణను విజయవంతం చేయాలి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ఈ నెల 26న మండల కేంద్రంలోని అంగడి స్థలంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని ఆదర్శ రజక సహకార సంఘం అద్యక్ష, కార్యదర్శులు వేలిమేకన్నె సత్యనారాయణ, పైళ్ళ ప్రశాంత్ అన్నారు. విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ముద్రించిన ప్రచార కరపత్రాలను శనివారం రజక సంఘం భవనం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మండలంలోని అన్ని గ్రామాల నుండి రజకులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుల ఎలిమినేటి జహంగీర్, విగ్రహ నిర్వహన కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్,



కమిటీ సభ్యులు, కుల సంఘం నాయకులు ఎలిమినేటి యాదయ్య, ఎలిమినేటి బుచ్చయ్య, మురళీకృష్ణ, స్వామి, ఉప్పలయ్య, నరేష్, సత్తయ్య, కనకయ్య, రమేష్, రాములు, శ్రీను, ప్రశాంత్, శంకరయ్య, మల్లయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు ప్రభాతవార్త:**

మోత్కూరు మండలం ముని స్పాలిటీ కేంద్రంలో స్నే హితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం మోత్కూరుకు చెందిన నిలిగొండ లక్ష్మయ్య ఈనెల 14వ తేదీన ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తన తోటి వె రాత్కూరు జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఎస్ఎస్సీ బ్యాచ్ 200 5-2006 స్నేహితులు, తమ వంతు సహాయంగా లక్ష్మయ్య కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సీ స్నేహితులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ చేయూత

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటలో అకస్మాతుగా మృతి చెందిన డప్పు కళాకారులు డప్పు కళ్యాణి కటుంబ సభ్యులకు జైశ్రీరామ్ ఫౌండేషన్ తరుపున శనివారం రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక ఎంపిటీసి దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, ఎర్రగోకుల హనుమంతు, కాతాయి బాల్‌రెడ్డి, సంగెం వేణు, సాధనబోయిన శంకర్, చిగుళ్ల బీరప్ప, కోయ మధు, భూక్య గణేష్ నాయక్, గౌటె రాజు, గద్ద లక్ష్మణ్, సంగెం కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. డప్పు సతెమ్మ కూతురు డప్పు కళ్యాణి నిన్న మరణించారు. వారి కుటుంబానికి నవభారత్ యూత్ అసోసియేషన్ రాజాపేట వారు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి



వార్త

# విచ్చలవిడిగా వ్యర్థారలను వదిలినచో కఠిన చర్యలు తీసుకుంటాం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో విచ్చల విడిగా వ్యర్థాలను వదిలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శిరీష శైలజ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన మెయిన్ రోడ్డులో గల హోటల్, బేకరిల నుండి వ్యర్థమైన పదార్థాలు అంతర్గత మురికి కాలువల్లో విచ్చలవిడిగా ఉంటున్నారని, గతంలో పలుమార్లు వాటిని పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించిన ఎడల మరల అదేవిధంగా వ్యర్థాలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వదులుతున్నారని, అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వ్యర్థాలు వదలడం వల్ల చుట్టుపక్కల ప్రజలకు దుర్వాసన వెదజల్లుతుందని, అదేవిదంగా కూరగాయలు సంత చుట్టూ ఉన్న ప్రదేశం దుర్వాసనతో వెదజల్లుతుందని గ్రామపంచాయతీ కార్మికులు శుద్ధి చేస్తున్నారని అన్నారు. ఇట్టి కాలనీవాసులు దుర్వాసన, దోమల రాకుండా చూడాలని గ్రామపంచాయతీని కోరినట్టు తెలిపారు. బేకరీ హోటల్ యజమానులు ఇట్టి నిబందనలు పాటించనిచో గ్రామపంచాయతీ తరుపున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.



## పాఠశాలకు పూర్వ విద్యార్థులు సామాగ్రి వితరణ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సీ 2000 -2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంచి నాణ్యత గల 4 ఫ్యాన్స్ (ఓరియంట్) ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వ్యక్తిగత సొరుగలు గల బీరువా రూ.20వేలు విలువ గల పూర్వ విద్యార్థుల జ్ఞాపకంగా పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ .. పూర్వ విద్యార్థులను అభినందించారు. వారి సహాయ సహకారాలు ఎల్లవేళలా పాఠశాలకు ఉండాలని కోరారు. పూర్వ విద్యార్థులైన మల్లేష్, నిర్మల, వెంకన్నలను సన్మానించారు. అదేవిధంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులైన గొడిశాల వెంకన్న, విద్యార్థులకు 10 మందికి క్రీడాదుస్తులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. ఉపాధ్యాయుడిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం అన్నారు. శనివారం శ్రమదానం కార్యక్రమం, స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో యాదగిరి, ఎంపీవో పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల విద్యను పర్యవేక్షించాలి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

తల్లిదండ్రులు గృహాలలో పిల్లల విద్యను పర్యవేక్షించాలని నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థికి కుటుంబమే మొదటి పాఠశాల అని, తల్లిదండ్రులే మొదటి గురువులని పేర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాకార్యకలాపాలలో పాల్గొనాలని కోరారు. పిల్లల హాజరు, చదువుల నిలుపుదల సమస్యలను గురించి పాఠశాలను సమాజంతో, తల్లిదండ్రులతో సమన్వయం చేసి విద్యాపరమైన పురోగతి, ప్రవర్తన సమస్యలు, పిల్లల అలవాట్లు, ఆసక్తుల మూల్యాంకనం తదితర అంశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం చర్చించారు. విద్యానాణ్యత మెరుగుదల, అభ్యసన ఫలితాల సాధన, పాఠశాల సౌకర్యాల మెరుగుదల, మధ్యాహ్న



భోజన నాణ్యత తదితర అంశాలపై సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. పాఠశాలలో సహ పాఠ్య కార్యక్రమాల నిర్వహణ, మన ఊరు, మన బడి కా ర్య క్రమ వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పద్మావతి, సైదులు, రషీద్‌ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నర్సింహారావు, కళ్యాణి, భవాని, కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, ప్రవంతి, శ్రీనివాసరెడ్డి, కల్పన, లాల్‌సాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలు సమాజ హితం కోసమే

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మన సంస్కృతి సాంప్రదాయాలు సమాజ హితం కోసం రూపొందించినవేనని వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావులు అన్నారు. శనివారం నేరేడుచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసే పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు అందజేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేమట్టి విగ్రహాల ఆవశ్యకతపై అవగాహన కలిగించేందుకు పోటీలు నిర్వహించామన్నారు. మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తే సులభంగా నీటిలోకరిగిపోతాయన్నారు. అలాగే భగవంతుని పూజకు ఉపయోగించే ఆకులలో ఉన్న ఔషధ గుణాలు నీటిని శుద్ధి చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి



పోలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఎలక శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు గడ్డ జగన్మోహన్‌రెడ్డి, కట్ట నళిని, మురారిశెట్టి రమేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గడ్డం రవిందర్‌రెడ్డి, లత, దీప్తి, ప్రమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ శోభాయాత్ర

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్లలో శనివారం వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల శోభాయాత్రను అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక అంజలి స్కూల్, ప్రగతి విద్యాలయం, సాయి బాలాజీ అపార్ట్‌మెంట్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి ఉత్సవాల ముగింపుసందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో, కోలాటాలతో, బ్యాండ్ మేళంతో బాణసంచాతో అని ప్ర ప్రధాన వీధు ల్లో ఊరేగించి కృష్ణనదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అంజలి స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి, ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ కొప్పుల భాస్కర్‌రెడ్డి, పోలా విశ్వనాథం, రాంరెడ్డి, వీరవల్లి కోటేశ్వరరావు, పోలా సతీష్, మాల్యాద్రి, అల్లు నాగార్జున, ఎర్నింగ్ నారాయణ పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

మఠంపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

గణేష్ ఉత్సవాలలో భాగంగా 6వ రోజైన శనివారం మండలకేంద్రంలోని పలు మండపాల వద్ద పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్, రెడ్డి పరివార్, గౌడసంఘం విగ్రహాల వద్ద సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణేష్ మండపాల వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. పూజల అనంతరం మండపాల వద్ద భక్తి విభావరి కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు కన్నుల పండువగా జరుగుతున్నాయి.

**మట్టపల్లి వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు..**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కృష్ణానదిలో గణేష్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. మండపాల్లో కొలువైన గణనాథులు ఆరు రోజులపాటు పూజలందుకున్న అనంతరం భక్తుల కోలాహలం నడుమ మట్టపల్లి వద్ద కృష్ణానదిలో నిమజ్జనాలకు భారీగా తరలి వస్తున్నాయి. మట్టపల్లి కృష్ణానది వద్ద పోలీస్, రెవిన్యూ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందో బస్తు నిర్వహిస్తున్నారు.

## దళితబందు పథకం అర్హులకు అందజేయాలి

ఆలేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:



దళితబంధు పథకంను అర్హులకే అందజేయాలని సీపీఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బల్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి దళితబంధు పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అర్హులందరికీ అందాలంటే కనీసం 1500 కోట్ల రూపాయలు కేటాయించి దళితులకు న్యాయం చేయాలన్నారు. దళితబంధు మంత్రులు ఎమ్మెల్యేల చేతుల్లో పెట్టి వారి కార్యకర్తలకు పలహారంగా పంచుతున్నారని అన్నారు. . మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేస్, చెన్న రాజేష్, కాసుల నరేష్, ఎలుగల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ శనివారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షునిగా ఇంజమూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బుచ్చిబాబు, కోశాధికారిగా శివకోటి, నరసింహాచారి, ఉపాధ్యక్షులుగా శానం సందీప్, రాపోలు సురేష్‌లు ఎన్నికగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్, జిల్లా అధ్యక్షులు కుకుంట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మణ్, జిల్లా సలహాదారు శ్రీనివాసచారి, చందమల్ల శ్రీరాములు, బాలస్వామి, సురేష్, సైదులు, రవి,ఫోటోగ్రాఫర్లు, ఆకారపు వెంకటేశ్వర్లు, చందమళ్ల సైదులు, రవికుమార్, గణేష్, శ్రీనివాసరెడ్డి, మహేష్, శరణ్, కొను లతీఫ్, రాజేష్, తేజ, మధు, సందీప్, నాగచారి, మనోహర్, సునీల్, కిషోర్, సోమ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా యోబు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటకు చెందిన కొత్తకొండ వెంకటేశం యోబును ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భీమనపల్లి విఠోబా ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యోబును సన్మానించి అభినందించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేసి ప్రజల సమస్యల కోసం పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.







## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బొడ్డాయి బజార్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు ప్రారంబించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు భక్తి బావం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా లాల్‌సింగ్ తండా గ్రామంలో కూడా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చనగాని రాంబాబు, షేక్ సైదులు, కేశగాని లక్ష్మణ్, బాబు, ఒగ్గు రవి, కత్తి రవీందర్, శ్రవణ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

ఆత్మకూర్‌ఎస్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:



అర్వపల్లి మండలంలో లోయపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన నారాయణ కూతురు పూజిత(19) సూర్యాపేటలోని శ్రీనిధి జూనియర్ కాలేజీ నందు ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది ఈ నెల 20న కాలేజీ వెళ్లటం కోసం ఇంటి నుండి ఆటోలు ఆత్మకూర్ మండలం నెమ్మికల్‌కు బస్ ఎక్కటం కోసం వచ్చి ఇక్కడి నుండి కాలేజీకి వెళ్లలేదని తన స్నేహితుల, బంధువులకు పోన్ చేసి తన ఆసూకి తెలియలేదని తల్లి జయమ్మ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటరెడ్డి కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన

తిరుమలగిరి 23 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. పెండెం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని దోమల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు వారానికి ఒకసారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షకాలం సీజన్‌లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పరచుకోని అవి కుట్టడం వల్ల డెంగు, మలేరియా, వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ లక్ష్మి వాసిరెడ్డి,



సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, నరసింహారెడ్డి, విజయ్‌కుమార్, ఝాన్సి రాణి, సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకేనా సంక్షేమ పథకాలు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బిసి బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూం పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడం సరైన పద్దతి కాదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులుకొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు తమ పార్టీ వారికే ఇవ్వాలని ఆలోచనను విరమించుకోవాలన్నారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వ ఫలాలు ఇవ్వాలని కోరారు. గ్రామాలల్లో సభలు నిర్వహించి అర్హులైన పేద బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను గుర్తించి సంక్షేమ ఫలాలు వారికి వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తే




గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలు కూర్చోని అర్హులైన పేదలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు లింగయ్య, లక్ష్మి, యాకయ్య, నర్సింహ, సోమయ్య, ముత్తయ్య, రాములు, శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలి

తుంగతుర్తి 23 ప్రభాతవార్త



కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ రాగి రంగు, ఎరుపు రంగు స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ థామస్, డిపిఎంఓఎస్ సురేష్‌కుమార్, హెచ్‌ఈఓ సూరి, హెల్త్ అసిస్టెంట్లు భారతి, యాదగిరి, సోమయ్య, చారి, ప్రసాద్, చొక్కయ్య పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలి

తుంగతుర్తి 23 ప్రభాతవార్త

కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ రాగి రంగు, ఎరుపు రంగు స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ థామస్, డిపిఎంఓఎస్ సురేష్‌కుమార్, హెచ్‌ఈఓ సూరి, హెల్త్ అసిస్టెంట్లు భారతి, యాదగిరి, సోమయ్య, చారి, ప్రసాద్, చొక్కయ్య పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో మహిళలు రాణించాలి

నూతనకల్ 23 ప్రభాతవార్త



అన్ని రంగాలలో మహిళలు రాణించి ముందుండాలని సర్పంచ్ చూడి లింగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మహిళా సాధికారత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలకు సమాన హోదా అవకాశాలు కల్పించాలని మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, మహిళా సాధికారత కేంద్ర బృందం, సాంస్కృతిక కళాకారులు, అంగనివాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

## Iవ వార్డులో మహా అన్నదానం

నూతనకల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఒకటవ వార్డులో ప్రతిష్టించిన మట్టి వినాయకుని మండపం వద్ద శుక్రవారం రాత్రి దాత ఆవుల విష్ణుమూర్తి మమత ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, వార్డు సభ్యులు శీలం నారాయణ, యాకస్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు మల్లయ్య, నరేష్, కుమారస్వామి, మహేష్, ఉపేందర్, లింగాల యాకస్వామి, కృష్ణ, మల్లయ్య, నరేష్, మల్లయ్య, వెంకటమల్లు, కోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పహారం

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలకు, హాస్పటల్‌లోని రోగులకు అల్పహారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ఉద్దేశమని సేవ చేయాలనుకునే వారు లయన్స్ క్లబ్‌లో సభ్యత్వం తీసుకొని పేదలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు రామచంద్రన్‌గౌడ్, అయిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మహిళ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదింపజేపి మహిళ సాధికారతను కల్పించినందుకు మహిళ మోర్చ నాయకురాళ్లు, మహిళలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపాల్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ చిర్రబోయిన హనుంతు యాదవ్, మహిళ మోర్చ అధ్యక్షురాలు ఈదునూరి జ్యోతి, మంజులరెడ్డి, రమాదేవి, ప్రమీల, నాయకులు యాదగిరి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, మల్లయ్య, బి.మల్లయ్య, నవీన్, అంకిత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రత్నాకర్, సోమనర్సమ్మ, ప్రమీల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో హరీష్‌రావు సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి తెలిపారు. 29న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయడం కోసం నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే నివాసంలో జరుగుతున్నందున ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, ఎంపిపి, పిఏసిఎస్ చైర్మెన్, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు అందరు హాజరుకావాలని కోరారు.

## వినాయకుడికి మహిళలు ప్రత్యేక పూజలు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రం లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అందులో భాగంగా 128 రకాల వంటకాలు చేసి స్వామివారికి సమర్పించారు. ఉండ్రాళ్లను రాశిగా పోసి స్వామి వారికి నైవేద్యంగా పెట్టారు. ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# 34మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం

మంథని - ప్రభాతవార్త




లయన్స్ క్లబ్ విజన్‌కేర్ ఆధ్వర్యంలో మంథని మండలంలోని వివిధ గ్రామలకు చెందిన 34 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలను శనివారం విజయవంతంఆ పూర్తి చేసినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ శాశ్వత సభ్యుడు లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రిలో వీరికి కటటి శస్త్ర చికిత్సలు చేసినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత రవాణా, భోజన వసతి కల్పించామని ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహాకరించిన రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ బుద్దార్థి సతీష్ కుమార్, లయన్ అబ్దుల్ వాసే, మారుతి, విజన్ ఐకేర్ నిర్వాహకులు శంషీర్

# అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి యాకయ్య

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల సాధనకోసం సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి అదేవిదంగా సమ్మె విరమనకు ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య అన్నారు. శనివారం మంథని పట్టణంలో అంగన్‌వాడీ ఉద్యోగులు రిలేనిరాహారదీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మెచేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అందుచేత రిలేనిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందన్నారు. వాఆరి న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేపట్టిన సమ్మెకు ప్రభుత ్వం స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అంగన్‌వాడీ సమ్మెతో



గ్రామీణ ప్రాంతాల్లో గర్బిణీలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బూడిద గణేష్, సందీప్,, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వజారాణి, సులోచన, బాగ్య,హరిత, రుక్మిణీ, కొండమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు కేటాయించాలి

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందించే బిసి బందు, దళిత బంధు, మైనార్టీ బంధు, గృహాలక్ష్మి పథకాలు అనర్హులకు అందుతున్నాయని అర్హులైన వారికి ఇవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ జిల్లా కార్యదర్శి గోటికార్ కిషన్ ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా అందించిన గృహాలక్ష్మి ప్రొసిడింగ్‌లో ఎక్కువ మంది అనర్హులే ఉన్నారని



ఆయన అన్నారు. ప్రభుత్వ ఆలోచన మేరకు మంథనిలో పథకాలు అందటం లేదని టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకే అవి దక్కుతునా ్నయని ఆయన అన్నారు. దళిత బందు టిఆర్ఎస్ నాయకులతో, ప్రబుత్వ ఉద్యోగస్తుల పిల్లలకు, ఆర్థికంగా ఉన్నవారికి ఇచ్చారని అదేవిధంగా స్వంత భవనాలు ఉన్నవారికి గృహాలక్ష్మి పథకం అందించారని ఆయన ఆరోపించారు. మంత్రి చేతుల మీదుగా అందుకున్న గృహాలక్ష్మి ప్రొసిడింగ్స్‌పైన విచారణ జరిపి అక్రమంగా లబ్దిపొందినవారిని తొలగించి అసలైన అర్హులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# మహాలక్ష్మి పథకానికి స్ఫూర్తి మంథని మహాలక్ష్మి అమ్మవారు

## - కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మహాలక్ష్మి పేరు

మంథని - ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే సంకల్ప ంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన మ్యానిఫెస్టోలో ప్రధానంగా మహిళలను ఆకట్టుకునే పథకంగా భావిస్తున్న మహాలక్ష్మి పథకానికి స్ఫూర్తి మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అద్మవారి దేవాలయం కావటం విశేషం. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఉండటంతో మంథని ప్రాంత ప్రజలతో పాటు భక్తులు కోరుకున్న కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరున్న మంథని మహాలక్ష్మి అమ్మవారిని స్ఫూర్తి_గా తీసుకుని మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు మహిళలకు మేలుచేసే పథకానికి మహాలక్ష్మి పేరుపెట్టారు. ఎంతో విశిష్టత కల్గిన మహాలక్ష్మి దేవాలయానికి మంథని ప్రాంతం నుండే కాకుండా దేశ విదేశాలనుండి అనేక మంది భక్తులు వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చే మహాలక్ష్మి



అమ్మవారిని స్ఫూర్తి_గా తీసుకుని కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ కార్డు పథకాల్లో మొదటిగా మహాలక్ష్మి పథకం కావటంతో మంథని ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్ట్ మ్యానిఫెస్టోలో మహాలక్ష్మి పథకానికి మంథని శ్రీమహాలక్ష్మి అమ్మవారు స్ఫూరిగా నిలవటం పట్ల మంథని నియోజకర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది.

# మైదంబండలో మెగా హెల్త్ క్యాంప్

## - 102 మందికి వైద్య పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సర్పంచ్ ఎర్రం శారద సదానందం సూచనల మేరకు మెగా హెల్త్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 102 మందికి వైద్య సేవలను అందించి, పరీక్షలు నిర్వహించారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధ పడుతున్నట్లుగా గుర్తించామని, వీరిలో కొందరి బ్లడ్ శాంపిల్స్ సేకరించి, ల్యాబ్‌కు పంపామని మండల వైద్యాధికారి తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలను పాటించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దీప్తి, హెచ్ఓ నర్సింహా రెడ్డి, పిహెచ్ఎన్ లలిత, ల్యాబ్ టెక్నిషీయన్ అనిల్ కుమార్, సూపర్‌వైజర్లు పశుల శ్రీనివాస్, ఎఎన్ఎంలు శోభారాణి, పుష్పలత, ఆశాలు రాజేశ్వరీ, రజిత, శశి, కల్పన తదితరులున్నారు.



# ట్రెస్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

మోత్కూరు ప్రభాతవార్త:




ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సమాఖ్యా(ట్రెస్మ) ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుని ఎన్నిక చేసి వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మోత్కూరు మండలంలోని వివిధ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయలును ఎంపిక చేసి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఏ.రమేష్, ఎస్.లావణ్య, పీ.శోభ రాణి, బీ.సోమయ్య, కే.మధవి, కే.జ్యోతిలు సన్మానం పోందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట పాఠశాలల యజమాని సంఘం అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అచ్చయ్యలు పాల్గొన్నారని మోత్కూరు మండల ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు ఓ.సత్యనాధ్ తెలిపారు.

# వచ్చే ఎన్నికలలో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

మోత్కూరు ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు ఎస్.కృష్ణవేణి ఇస్మాయిల్ అన్నారు. మోత్కూరు మండల పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ.. సోనియా గాంధీ విజయ భేరి సభకు వచ్చి ఇచ్చిన ఆరు హామీలు ప్రజల మధ్య చర్చకు వెళ్ళాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా హిత పాలన తీసుకువచ్చి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు ఆర్.దామోదర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహాకారంతో తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# లక్ష వస్త్రం సమర్పించిన ఎంపిటిసి దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథునికి గ్రామ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దంపతులు లక్ష వస్త్రం (జంద్యం)ను శనివారం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుబిక్షంగా ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండి ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.

# డిసిఎం యూనియన్ జనరల్ సెక్రటరికి కత్తిపోట్లు..

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

వినాయక చవితి వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి నిమజ్జన ర్యాలీ కొనసాగుతున్న క్రమంలో మిర్యాలగూడ డిసిఎం యూనియన్ జనరల్ సెక్రటరీ కత్తిపోట్లకు గురయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని వాసవినగర్‌లో నివాసముంటున్న సుంకరబోయిన వెంకన్నయాదవ్ సంబంధిత యూనియన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వేడుకలకు హాజరయ్యారు. వాడపల్లిలోని వినాయకుడిని నిమజ్జనం చేసే నిమిత్తం ర్యాలీ జరుగుతుండగా మిర్యాలగూడ మండలం తుంగపాడ్‌కు చెందిన కోయ్యల నాగరాజు సదరు డిసిఎం యూనియన్ నేత వెంకన్నయాదవ్‌పై ఒక్కసారిగా కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఇందుకు అదే గ్రామానికి చెందిన మధు సహకరించారని తెలిపారు. గాయపడిన వెంకన్నను వైద్యం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. అయితే కత్తితో దాడి చేసిన యువకులకు గంజాయి అలవాటు ఉందని, ఈక్రమంలో గంజాయి ముత్తలో దాడి చేశారని స్థానికులు చెప్పారు. వారు యాక్టింగ్ డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. డిసిఎం అసోసియేషన్ అధ్యక్షుని ఫిర్యాదు మేరకు ఇద్దరి యువకులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు.

## ప్రగతి నివేదికలు సమర్పించాలి



**ప్రభాతవార్త సూర్యాపేట :** 2014 నుండి ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రగతి నివేదిక తయారు చేసి అందజేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా స మావేశం నిర్వహించారు. ఆసరా పెన్షన్లు కేటగిరిల వారిగా లబ్ధిదారుల వివరాలతో నివేదిక తయారు చేయాలని రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ లబ్ధిదారుల జాబితా 24 గంటల ఉచిత విద్యుత్ పొందున్న వ్యక్తుల వివరాలు, సంక్షేమ శాఖల ద్వారా లబ్ధిపొందుతున్న లబ్ధిదారుల జాబితాలు అందచేయాలని కోరారు. ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కచ్చితమైన సమాచారంతో నివేదికలు అందచేయాలన్నారు. ఏదైనా సమాచారం కోసం జిల్లా ముఖ్యప్రణాళిక అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పూస బాలకిషన్



పార్టీ కండువాను కప్పుతున్న రేవంత్‌రెడ్డి

**రామన్నపేట, సెప్టెంబరు23 ప్రభాతవార్త :** మండలంలోని ఇంద్రపాల నగరానికి చెందిన బిఆరెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ శనివారం టి.పి.సి.సి అద్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద రేవంత్‌రెడ్డి బాలకిషన్‌కు కాంగ్రేస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ బిఆరెస్ పార్టీలో తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు జిల్లా అధిష్టానం వద్ద గుర్తింపు లేకుండా పోయిందని, రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో జనాదరణ పెరుగుతుందని తెలంగాణ ఇచ్చిన పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని అందుకే కాంగ్రేస్ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.

## కొత్త నియామక బోర్డు నియమించాలి



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేసి కొత్త నియామక బోర్డు నిర్వహించి ముందు జరగబోయే గ్రూప్ 2 పరీక్ష అయినా స క్రమంగా నిర్వర్తించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని బహుజన్ సమాజ్‌పార్టీ నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ఆదిమల్ల గోవర్ధన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ గ్రూప్ 1 పరీక్షను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని బహుజన్ సమాజ్‌పార్టీ స్వాగతిస్తుందన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన బహుజన్‌సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య దోరణితో అదే కమిటితో పరీక్షను మళ్లీ నిర్వహించి మరోకసారి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంబాల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు బీమ్ ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ ఇంకెపాక శ్రీనివాస్, చింత శివరామకృష్ణ, ఎస్‌కె.పాష, వంటెపాక యాదగిరి, రాంప్రసాద్, చిట్టిబాబు, పెరిక అభిలాష్ పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదిక కావాలి

⏭ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి ప్రగతి నివేదిక తయారు చేసి అందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కాన్ఫరెన్స్ హాలులో వివిధ అభివృద్ధి సంక్షేమ శాఖల అధికారులతో ఆయన సమావేశమై 2014 నుండి ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికలు తయారు చేసి నిర్ణీత ప్రొఫార్మాలలో సమర్పించాలని ఆదేశించారు. రైతుబంధు, రైతు భీమా, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్లు, శ్రీనిధి, పల్లె ప్రగతి, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, డబల్ బెడ్ రూమ్, గొర్రెల పంపిణీ, మన ఊరు మన బడి పనులు, కమ్యూనిటీ సంఘ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ కాకతీయ పనులు, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, దళిత బంధు, బీసీ బంధు, ఉచిత చేప పిల్లల పంపినీ, తదితర పథకాలపై ఎలాంటి పొరపాట్లు లేకుండా నివేదికలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ డిఈ నరసింహ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనాథ్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, అధికారులు పాల్గొన్నారు.



## క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాలకు స్థలాలను గుర్తించాలి : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాలకు స్థలాలను గుర్తించాలని తహశీల్దార్‌లను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికలు, ధరణి,కళ్యాణ లక్ష్మి, షాదీ ముభాకర్, ఇండ్ల పట్టాల పంపిణీ తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ బిల్డింగ్స్, 58,59 జీవోలు తదితర అంశాలపై తహశీల్దార్‌లతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్‌లు రెవిన్యూ సిబ్బంది ఎన్నికల పనులతో పాటు ఇతర అభివృద్ధి సంక్షేమ పనులు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విధుల పట్ల ఏమాత్రం అలసత్వం వహించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా 58,59 జీవోల ప్రకారం స్థలాలను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపుకలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్‌డిఓలు రవి, శ్రీరాములు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలి

స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** విద్యార్థి దశలోనే ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. శనివారం నాడు కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో కవిత్వము గేయ రచన పాటలు నాటక ప్రదర్శనలపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుగా నమోదు ఓటుహక్కు వినియోగంపై విద్యార్థుల చేత వారి కుటుంబాల భాగస్వామ్యం పెంపొందించేందుకు ఎన్నికల కమీషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు. భవిష్యత్తు ఓటర్లు నూతన ఓటర్లుగా ఉన్న యువత ప్రజాస్వామిక ఎన్నికల విధానం ఆవశ్యకతపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. అందులో భాగంగా 22 విద్యాసంస్థల నుండి 150కి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఊర్దు భాషల్లో నిర్వహించారు. పోటీలలో భాగంగా నాటక ప్రదర్శన జిల్లా స్థాయిలో ప్రథమ బహుమ తిగా రూ.10వేలు నకిరేల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు, రెండవ బహుమతిగా రూ.8వేలు చర్లపల్లి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, మూడో బహుమతిగా రూ.5వేలు నల్లగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, కవిత్వం, గేయ,రచనల పోటీలకు మొదటి బహుమతి రూ. 5వేలు ఎస్.ప్రియాంక ఒకేషనల్ జూనియర్ కళాశాల నల్లగొండ రెండో బహుమతి రూ.4వేలు మనోజ్ఞ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల చర్లపల్లి, మూడో బహుమతి రూ.3వేలు జి.రేణుక గౌడ్ జూనియర్ కళాశాల నల్లగొండ గార్లకు నగదు పారితోషికంతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డిఈఓ బిక్షపతి, ఆర్‌డిఓ రవి, న్యాయ నిర్ణేతలుగా పురుషోత్తమాచార్యులు, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన గూడూరు శేఖర్ రెడ్డి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్యలు శనివారం అందజేసి మనోధైర్యాన్ని కలిగించారు.

